నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
మంగళవారం
11.11.2025

# బండి సంజయ్ చేతుల మీదుగా విద్యార్థులకు మోదీ గిఫ్ట్

### పదవతరగతి విద్యార్థుల పరీక్షా ఫీజు భారం భరించిన కేంద్ర మంత్రి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 10**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవతరగతి విద్యార్థుల పరీక్షా ఫీజు మొత్తాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన వేతనంతో భరించారు'మోదీ గిఫ్ట్' పేరుతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను కవర్ చేయనుంది ఈ మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు రూ.1.50 లక్షల విలువైన చెక్కును బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ కలిసి అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షా ఫీజు విషయంలో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో బండి సంజయ్ తన వ్యక్తిగత వేతనంతో ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని తెలిపారు విద్యకు చేయూతనిచ్చిన ఆయనకు పార్టీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గించే ఈ చర్య విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆనందాన్ని నింపింది



# ఏకగ్రీవంగా ఎల్కతుర్తి మండల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి ఎన్నిక

### నూతన ఎల్కతుర్తి మండల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సాతూరి చంద్రమౌళి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 10**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కాకతీయ వనవిహార్‌లో సోమవారం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు కార్యవర్గ సభ్యుల ఎన్నికలు ఘనంగా జరిగాయి ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా కందుకూరి రాజన్న అధ్యక్షుడిగా సాతురి చంద్రమౌళి ఉపాధ్యక్షులుగా చిర్ర ఉదయ చందర్ రామోజు సతీష్ చారి ప్రధాన కార్యదర్శులుగా సదా నిరంజన్ సిద్ధాంతి కొలిపాక శ్రీనివాస్ కార్యదర్శిగా జూపాక శ్రీనివాస్ కోశాధికారిగా కందుకూరి మహేశ్వర చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యవర్గ సభ్యులుగా కర్రె తిరుపతి బెజ్జంకి నరేష్ ఎర్రోళ్ల రాజబాబు నల్లాల రాజిరెడ్డి నార్లగిరి మహేందర్‌లను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు కందుకూరి రాజన్న అధ్యక్షులు సాతురి చంద్రమౌళి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తామని మీడియా సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు రక్షణ కల్పించేందుకు ప్రెస్ క్లబ్ తమ వంతు కృషి చేస్తుందని తెలిపారు.



# అందెశ్రీ పాటకు మరణం లేదు- ఆయన పేరు తెలంగాణ గడ్డపై చిరస్మరణీయం

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి

**సంగారెడ్డి, నవంబర్ 10**
**(నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**



ప్రజాకవి, రచయిత అందెశ్రీ హఠాన్మరణం పట్ల సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 2004లో సంగారెడ్డిలో జరిగిన ధూంధాం కార్యక్రమంలో ఆయన పాటతో తనకు పరిచయం అయిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీ పాటలు ప్రజలను చైతన్య పరిచాయని, ఆయన పాటలదే ఉద్యమానికి ఊపునిచ్చిన శక్తి అని తెలిపారు. తెలంగాణ గడ్డపై ప్రజాకవి అందెశ్రీ పేరు ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ఆయనను ఎవరూ మర్చిపోలేరు. ఆయన మరణించినా అందెశ్రీ పాటకు మరణం లేదుబీ ఆయన సృష్టి ఎల్లప్పుడూ సజీవంగానే ఉంటుంది అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. అందెశ్రీ పాటలు సమాజం గురించి, మనిషి గురించి, మనుషులు ఎలా ఉండాలనే దానిపై చైతన్యం కలిగించాయని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తెలంగాణ పోరాటానికి ఊపిరినిచ్చిన మహనీయుడు అందెశ్రీ

### ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంతాపం

**సంగారెడ్డి, నవంబర్ 10**
**(నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**



తెలంగాణ పోరాటానికి, జయజయహే తెలంగాణ పాట ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి ఉద్యమానికి ఊపిరిలూదిన మహనీయుడు, ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ మరణం పట్ల సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన తన సంతాప సందేశంలో మాట్లాడుతూ, అందెశ్రీ కేవలం కవి కాదు, తెలంగాణ గడ్డలో స్వరాన్నిచ్చిన శక్తి. ఆయన గేయాలు, రచనలు ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచాయి. మరెన్నో బతుకు పోరాటాలకు వచనరూపం ఇచ్చిన మహానుభావుడు మనల్ని విడిచి వెళ్లడం, కవులు, కళాకారులు మాత్రమే కాదు యావత్ తెలంగాణ ప్రజలకు తీరని లోటు అని పేర్కొన్నారు. డాక్టర్ అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రార్థించారు.

# సాహిత్య ప్రపంచానికి విషాదాన్ని మిగిల్చిన అందెశ్రీ మరణం













**తెలంగాణఆత్మను అక్షరాల్లోనింపినలి మహాకవి అందెశ్రీకి అక్షర నివాళి. అక్షరం ముక్కరాని అపర సరస్వతి పల్లె పదాల సాహితీవేత్త చదువు లేకపోయినా చైతన్యం రగిలించిన మహకవి అందెశ్రీ**

- సిద్దిపేట జిల్లా రేబర్తి గ్రామంలో
- పల్లెమట్టిలో పుట్టిన సాహిత్య గ్రంధం
- సినీరంగంలోనూ సాహిత్య విప్లవం
- సృష్టించిన అందెవేసిన చేయి
- ఎల్లలు దాటిన పురస్కారాలు
- పల్లె ప్రతిభ కు ప్రతిబింబాలు
- ఆయన మట్టిలో కలిసిపోలేదు
- మట్టి గీతంగా మారిపోయాడంతే!

**చెన్నూరి అన్వేషి**
**(నీలగిరివార్త ప్రత్యేకప్రతినిధి)**

ప్రజలగుండెల్లో చిరంజీవే! ఆయన మరణ వార్తతెలంగాణలోశోకసంద్రమే అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలకు ఆదేశాలు తెలంగాణ ఆత్మను అక్షరాల్లో నింపిన మహాకవి అందెశ్రీకి నివాళి. ప్రజాకవిఅందెశ్రీ కన్నుమూశారు ఆయన జీవిత గాథ, ఉద్యమంలో పాత్ర, రచనలు, పురస్కారాలు, ప్రజాస్ఫూర్తి మీద సాహితీ రంగం నివాళుల అర్పిస్తున్న సందర్భం అక్షరంముక్కరాని అపరసరస్వతి పల్లె పదాల సాహితీవేత్త అందెశ్రీ జయ జయ హే తెలంగాణ జననీ జయకేతనం!ఈ గీతం వినగానే ప్రతి తెలంగాణ హృదయం గర్వంతో ఉప్పొంగుతుంది.ఆ గీతం వెనుక ఉన్న ఆత్మ ఎవరిదంటే తెలంగాణ నేల గుండె చప్పుళ్లను పద్యాలుగా మార్చిన మహాకవి అందెశ్రీ.తెలుగు సాహిత్యానికి, తెలంగాణ స్ఫూర్తికి,పల్లె పదాలకూ అందెశ్రీఅస్తమయం ఒక పెద్ద లోటు. నిన్న ఆదివారం ఉదయం ఆయన గుండె పోటుతో తుదిశ్వాస విడిచారు. వైద్యుల నివేదిక ప్రకారం,ఆయన గత నెల రోజులుగా బీపీ మందులు వాడడం మానేశారు. మూడు రోజులుగా శ్వాసలో ఇబ్బందిగా అనిపించినా వైద్యుడిని సంప్రదించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణం సాహిత్య ప్రపంచంలో విషాదాన్ని మిగిల్చింది.సిద్ధిపేట జిల్లా రేబర్తి గ్రామంలో పల్లె మట్టిలో పుట్టిన పద్యగంధం1961 జూలై 18 సిద్దిపేట జిల్లా రేబర్తి గ్రామంలో ఒక బాలుడు పుట్టాడు. అతడే తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతకర్తగా నిలిచిన అందెశ్రీ (అందె ఎల్లయ్య). తల్లి దండ్రులను చిన్నవయసులోనే కోల్పో యి, గొర్రెలు కాయడం, తాపీ పని చేయడం అది ఆయన విద్య, అదే ఆయన విశ్వ విద్యాలయం.ఆ పల్లెల గాలే ఆయన పాఠ్యపుస్తకం మట్టివాసన, పక్షుల కిలకిలలు, వాగుల మురళి ఇవన్నీ ఆయన కవిత్వానికి మూలం. తాపీ పని కోసం నిజామాబాద్ వెళ్లినప్పుడు శృంగేరి మఠం స్వామి శంకర్ మహారాజ్ ఆయన ఆశువు గీతాలు విని ఆశ్చర్యపడి, నీవు శ్రీతో సమానుడివిఅనిలిఅందెశ్రీలిఅని పేరు పెట్టారు. అదే పేరు ఆయన్ని చిరస్మరణీయుడిగా మార్చింది.పల్లె భాషలో పద్యం తెలం గాణ భావజాలానికి ప్రతిధ్వని అందెశ్రీ కవిత్వం ఒక బడుగు మనిషి హృదయానికి ప్రతిబింబం. ఆయన పదాలు సులువుగా పలికినా, ఆలోచన గుండెలో నాటుకుపోతుంది

**మాయమైపోతున్నాడమ్మా! మనిషన్నవాడుజి**

ఈ పాదం తెలంగాణ సాహిత్య చరిత్రలో శాశ్వతం.అది ఆధునిక మనిషి స్వరూపం మీద వేసిన అద్దం.

**కొమ్మ చెక్కితే బొమ్మరా, కొలిచి మొక్కితే అమ్మరా!**

ఈ పాటలో తెలంగాణ నేలతో మమకారం, మానవత్వం దృఢంగా వినిపిస్తుంది.ఆయన రాసిన పాటలు తెలంగాణ మట్టిని పద్యంగా మలిచాయి.

**జయ జయహే తెలంగాణ జననీజయకేతనం**

తెలంగాణ ఉద్యమం వేడెక్కిన రోజుల్లో, ప్రజల్లో చైతన్యం నింపిన గీతంజయ జయహే తెలంగాణ ఒకజాతిగీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం. ఈపాటతెలంగాణ ఆత్మను ప్రతిబింబించింది ప్రతి ఉద్యమ గుండెలో ఆ గీతం వినిపించేది. ఆ తర్వాత ప్రభుత్వం ఆగీతాన్ని తెలం గాణ రాష్ట్రఅధికారికగీతంగా గుర్తించింది.ఆ రోజు అందెశ్రీ జన్మ ధన్యమైంది. అతని జీవిత కవిత్వం తెలంగాణ చరిత్రలో అక్షరాలా లిఖింపబడింది. సినీరంగంలోనూ సాహిత్య విప్లవం సృష్టించిన అందెవేసిన చేయిఆయన రాసిన పాటలు సినిమాల ద్వారా కూడా మానవీయ స్ఫూర్తిని నింపాయి .ప్రజానటుడు, దర్శకుడు ఆర్. నారాయణమూర్తి సినిమాల్లో ఆయనగీతాలు ప్రజల్లో అగ్నిరేపాయి "పల్లె నీకు వందనములమ్మో!" "గలగల గజ్జెల బండి" "కొమ్మ చెక్కితే బొమ్మరా" "యెల్లిపోతున్నావా తల్లి" "జన జాతరలో మన గీతం" ప్రతీ గీతం ఒక జీవన తత్త్వం, ఒక సామాజిక స్ఫూర్తి. 2006 లోగంగ సినిమాకు నంది పురస్కారం, తర్వాత బతుకమ్మ చిత్రానికి సంభాషణలు రాయడం ఆయన కవిత్వం సరిహద్దులు దాటింది.

**ఎల్లలు దాటిన పురస్కారాలుపల్లె ప్రతిభ కు ప్రతిబింబాలు**

-కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్.లితెలంగాణప్రభుత్వ కోటి రూపాయల పురస్కారం.-2014 యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్.-2015 దాశరథి సాహితీపురస్కారం-2015 రావూరి భరద్వాజ సాహితీ పుర స్కారం.-2022 జానకమ్మ జాతీయ పురస్కారం.-2024 దాశరథి కృష్ణమా చార్య సాహితీ పురస్కారం.-లోక్ నాయక్ పురస్కారం.ఈ అవార్డులన్నీ ఆయన ప్రతిభను కాదు. ఆయన పదాల్నిగౌరవించాయి

**చదువు లేకపోయినా చైతన్యం రగిలించిన కవి అందెశ్రీ**

చదువురాకపోయినాచైతన్యగీతాలు రాశాడు అందెశ్రీ బడి మెట్టెక్కకపోయినా,ఆయన కవిత్వం తెలంగాణ బడి పుస్తకాలలో చోటు దక్కించుకుంది.ఆయన పదాలు పల్లె తల్లి గొంతులో పలికాయి, ఉద్యమ కవుల చేతుల్లో అగ్నిలా రగిలాయి. ఆయన లేరు.కానీ ఆయన మాటలే తెలంగాణ శ్వాసగా మిగిలాయి.

**ప్రజలగుండెల్లో చిరంజీవే! ఆయన మరణవార్తతెలంగాణశోకసంద్రమే**

ప్రజల గుండెల్లో ఆయన చిరంజీవే ఆయన మరణవార్తతో తెలంగాణ అంతా శోకసంద్రమైంది.ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్? ,హరీశ్?రావు,సాహిత్యవేత్తలు ఉద్యమ కారులు, కళాకారులు సంతాపం తెలిపారు.అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.కానీ తెలంగాణ ప్రజల హృదయాల్లోఆయనకు శాశ్వతస్థలం ఏర్పాటు చేసుకొని వెళ్లిపోయాడు

**ఆయన మట్టిలో కలిసిపోలేదుమట్టి గీతంగా మారిపోయాడు**

మాయమైపోతున్నాడమ్మామనిషన్న వాడుఆ పాదం చెప్పిన కవి నేడు మాయ మయ్యాడు.కానీ ఆయన మాటలు తెలంగాణ గాలిలో అను క్షణం ప్రతిధ్వనిస్తునే ఉంటాయి అక్షరాలు రాకపోయినా అక్షరాలా గెలిచిన మనిషి అందెశ్రీ కి అక్షర నివాళు లర్పిద్దాం!ఆత్మ శాంతికై ప్రార్థిద్దాం!

# రైతు చెమట చుక్క విలువ తెలుసుకునే ప్రభుత్వం ఇది

### కష్టపడి పండించిన పంటను దళారులకు అప్పగించొద్దు

### టిజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి, నవంబర్ 10 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**



కంది, సంగారెడ్డి మండలాలలో వనకాలం వడ్ల కొనుగోలు కేంద్రాలను టిజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కష్టపడి పండించిన పంటను దళారులకు అప్పగించవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతు చెమట చుక్క విలువ తెలుసుకునే ప్రభుత్వం ఇది అని నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఏ గ్రేడ్ వడ్లకు 2389, సాధారణ గ్రేడ్ వడ్లకు 2369, సన్న వడ్లకు రూ.2389తో పాటు రూ.500 బోనస్ కలిపి మొత్తం రూ.2889 ఇవ్వబడుతుంది, అని తెలిపారు. బోనస్ పొందడానికి కొత్త పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ బుక్, ఆధార్ కార్డు వంటి పత్రాలను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, తాళ్లపల్లి మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ హషం, లక్ష్మారెడ్డి, ప్రభుత్వ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందన సమావేశం

**మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 11**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గం మద్దిరాల మండలంలో అభినందన సమావేశం జరిగినది మద్దిరాల మండల పరిధిలోని రెడ్డిగూడెం హైస్కూల్లో సోమవారం అభినందన సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది మారెల్లి యాకయ్య కొడుకు ధోని ఎంబిబిఎస్ మెడిసిన్ సీటు సాధించిన సందర్భంగా దారం ప్రభాకర్ భీమరాజు వెంకటమల్లు సంద శ్రీనివాస్ దాతృత్వంతో అభినందన సమావేశం జరిగినది ధోనికి ప్రోత్సాహకరంగా 6000 ల రూపాయలు ఇచ్చి అభినందన తెలిపారు దీనికి స్పందించిన చాపల సుమలత 2500 రూపాయలు ప్రధానోపాధ్యాయులు ఎస్కే రఫీ 2000 ల రూపాయలు ప్రోత్సాహకరంగా ప్రకటించి ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన ధోని కష్టపడి చదివి మెడిసిన్ సీటు సాధించడం అభినందనీయమని తెలిపారు రెడ్డిగూడెం స్కూల్ పిల్లలు కూడా కష్టపడి చదివి తమ తమకు ఇష్టమైన రంగాలను లక్ష్యంగా చేసుకొని అభివృద్ధిలోకి రావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులు దుగ్యాల రవీందర్ రావు కోశాధికారి బెడిద వెంకన్న దాతృత్వం చేసిన వారు ముత్తయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు నాగేల్లి శ్రావణ్ కుమార్ బరపటి ఉపేందర్ బూరుగుల భాను గుండాల కొమరయ్య రేతినేని వెంకటయ్య ఎడ్ల పవన్ ఉయ్యాల వెంకన్న బరపటి నాగరాజు ఉబ్బని సుందర్ రఘుపతి కసనబో యిన యాకయ్య పబ్బతి లింగయ్య ఏనూ తుల స్వరూప తునికి ఇందిర నాగేల్లి వెంకన్న అబ్రహం తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# "చేనేత" ధర్నాను జయప్రదం చేయండి

## కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 10:**

చేనేత రుణమాఫీతో పాటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల20న, చేనేత కార్మికుల కమిషనర్ కార్యాలయం ముందు చేపట్టే మహా ధర్నాను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం చండూరులో ఏర్పాటుచేసిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత పరిశ్రమ, కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి, చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలను వీధి పాలు జేసిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత కార్మికుల ఋణ మాఫీ ప్రకటించి ఏడాది దాటినా లక్షల కోట్ల బడ్జెట్ లో కేవలం 48 కోట్ల రూపాయల చేనేత కార్మికుల ఋణ మాఫీ నేటి వరకు అమలు చేయలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు ఋణాలు ఇచ్చిన బ్యాంకులు రుణాలు తీసుకున్న వారి పైన ఒత్తిడి తెస్తూ వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీస్తున్నాయని, సహకారోద్యమం స్ఫూర్తి మంట కలిసే విధంగా 12 సంవత్సరాల నుండి చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకుండా మరియు సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలు మాఫీ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని అన్నారు. గతంలో లేని విధంగా షరతులు విధించి చేనేత పథకాల అమలులో అవినీతికి ఆస్కారం కల్పిస్తూ చేనేత కార్మికులకు అందని ద్రాక్షలా చేయడమేనన్నది సుస్పష్టం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికైన నాటి నుండి అనేక సందర్భాలలో అనేక పర్యాయాలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ చేనేత కార్మిక సంఘం తరపున వినతి పత్రాలు అందజేసి చర్చలు జరిపినా, అనేక సమస్యలు అందని ద్రాక్షగానే మిగిలిపోయాయన్నారు. అనంతరం సంబంధిత పోస్టర్ ను సంఘం నాయ కులతో కలిసి ఆవిష్కరించారు. రాపో లు వెంకటేశం అధ్యక్షతన జరిగిన సమా వేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బొల్ల జనార్ధన్, సభ్యులు వర్కాల విజయ్ కుమార్, ఏలె గణేష్, గుంటి యాదగిరి, మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# తుఫాన్ కు,నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు షేక్ సైదా

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 10**

మునగాల: మునగాల రాష్ట్రవ్యాప్తంగా కొన్ని రోజుల క్రితం కురిసిన మెంథా తుఫాన్ తో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పత్తి రైతు సంఘం రాష్ట్ర కో కన్వీనర్ షేక్ సైదా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మునగాల మండలం జగన్నాధపురం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం గ్రామ మహాసభ నీలారపు కొమరయ్య అధ్యక్షతన జరిగింది. ఈసభకు ముఖ్య అతిథిగా షేక్ సైదా హాజరై మాట్లాడుతూ నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని. తుఫాన్ కు నష్టపోయిన రైతాంగానికి వారికిఎకరానికి 40 వేల రూపాయలు చెల్లించాలని. పత్తికి ఎకరానికి 70 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎదిగిన పంట చేతికి వస్తున్న దశలో తుఫాన్ తో రైతులకు తీవ్ర నష్టం కలిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ వలన పత్తి కలరు మారి దిగుబడి తగ్గింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కపాస్ కిసాన్ యాఫ్ తొలగించాలని తేమతో సంబంధం లేకుండా పత్తిని సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని పత్తి కింటా కి10,000 రూపాయలకు వరకు కోను గోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రయ్య . రైతు సంఘం మండలకమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి. వికలాంగుల సంఘం జిల్లా కార్యదర్శి వీరబోయిన వెంకన్న. ఐద్వా జిల్లాకమిటీసభ్యురాలు షేక్ ఖాజాబీ. గొర్ల మేకల కాపరి సంఘం గ్రామఅధ్యక్షులు కోడి వెంకన్న. డివైఎఫ్ఐ నాయకులు షేక్ ఖాదర్. దైద సైదులు దాసరి గురవయ్య. రైతు సంఘ గ్రామనాయకులు భూతం వెంకన్న రైతులు పాల్గొన్నారు. అంతరం నూతన కమిటీ 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. రైతు సంఘం గ్రామఅధ్యక్షులుగా నీలారకు కొమురయ్య. కార్యదర్శిగా అమరగాని కనకయ్య. ఉపాధ్యక్షులుగా నలమాద సైదులు. సహాయ కార్యదర్శిగా బొల్లం సైదులు వారితోపాటు 9 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.



# జనం బాట కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడకు కవిత

**జాగృతి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలి**

**తెలంగాణ ఉద్యమ సీనియర్ మహిళా నాయకురాలు పందిర్ల పద్మావతి**

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 10**

జనం బాటలో కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడకు మంగళవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విచ్చేస్తున్నారు. అని ఒక ప్రకటనలో పందిళ్ళ పద్మావతి తెలిపారు. జనం బాట కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.



# సీసీఐ కేంద్రాలను ప్రారంభించాలి

**నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 10:**

పత్తి కొనుగోల్ల పరిమితిని ఎకరానికి 7 నుంచి 12 క్వింటాలకు పెంచాలని సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం మండల కార్యదర్శి నేతల్ల రాజు ప్రభుత్వాన్ని కోరారు.



**నీలగిరివార్త**

**సంపాదకీయం**

# బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?

బీహార్ ఎన్నికలు ఓ రకంగా బిజెపికన్నా రాహుల్‌కే ప్రతిష్టాత్మకంగా భావించాలి. ఓట్ చోరీ పేరుతో మన ఎన్నికల వ్యవస్థను అప్రతిష్టపాలు చేసిన వ్యక్తిగా రాహుల్ చరిత్రలో నిలిచపోయారు. ఆయన మోడీ పాలన పై చేస్తున్న విమర్శలను సహేతుకంగా తీసుకోవచ్చు. కానీ ఓట్ చోరీ పేరుతో వ్యవస్థను బద్నాం చేస్తూ వచ్చారు. ఆయన అమెరికా వెళ్లి వచ్చినప్పుడల్లా ఏదో అంశం మీద రచ్చచేస్తూనే ఉన్నారు. పంజాబ్‌లో రైతులను రెచ్చగొడుతూనే వచ్చారు. అధికార లేమితో కాంగ్రెస్ నానాయాగీ చేస్తోందని చెప్పుకోవచ్చు. అలాగే తమ యూపిఎ పాలనలో అక్రమాలపై నోరు మెదపడం లేదు. బీహార్‌లో కాంగ్రెస్ ఎన్నటికీ విజయం సాధించే అవకాశం లేదు. బీహార్‌లో తొలిద ముగిసింది. రెండోదశ మంగళవారం ఎన్నికలు జరుగబోతు న్నాయి. ఈ క్రమంలో తమదే అధికారం అని చెబుతున్న రాహుల్, ఓడిపోతే ఓట్‌చోరీతో మరింత యాగీ చేయాలన్న బలమైన వ్యూహంతో ఉన్నారు. ఇకపోతే ఇప్పటికే 9సార్లు సిఎంగా గెలిచిన నితీశ్ కుమార్‌కు ఓ రకంగా ఇవి చివరి ఎన్నికలని భావించాలి. గెలిస్తే పదోసారి సిఎంగా ప్రమాణం చేస్తారా లేదా అన్నది చూడాలి. 2020 అసెంబ్లీ ఎన్నికలలో జనతాదళ్ ఓట్ల వాటా 15 శాతంగా ఉన్నది. నితీశ్ మళ్లీ అధికారానికి రావడానికి ఇది విశేషంగా తోడ్పడింది. 2005 నుంచి ప్రతి ఎన్నికల్లోను రెండు వర్గాలు నితీశ్‌కు పూర్తి మద్దతునిస్తున్నాయి. మహిళలు, బాగా వెనుకబడిన కులాలవారు నితీశ్‌కు మద్దతునిస్తున్నారు. మహిళా ఓటర్ల శక్తిని జాతీయ రాజకీయ పక్షాలు కనుగొనక ముందే నితీశ్‌కుమార్ మహిళా ఓటర్ల ఆదరాభిమానాలను బాగా చూరగొన్నారు. మృదుభాషిగా పేరున్న నితీశ్ తన ప్రత్యర్థిగా మారిన స్నేహితుడు, పల్లెటూరి మనిషిలా వ్యవహరించే లాలూప్రసాద్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తి. ఈ కారణంగానే మహిళా ఓటర్లను నితీశ్ ఆకట్టుకున్నారు. అచంచలమైన కుల సంబంధిత విధేయతలతో పాటు మహిళా ఓటర్ల మద్దతు నితీశ్ విజయాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. 2005లో నితీశ్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు చదువుకుంటున్న బాలికలు అందరికీ ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. ఆనాడు లబ్ది పొందిన బాలికలు ఇప్పుడు వయోజన ఓటర్లుగా ఉన్నారు. ఆ మహిళా ఓటర్లే నితీశ్ నాయకత్వానికి, అధికార ప్రాభవానికి వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పకతప్పదు. ఈ కారణంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నితీశ్‌ను ఎన్‌డిఎ పక్షాన ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. తనను వ్యతిరేకించిన వారిని క్షమించే అలవాటు లేని మోదీ, ఒకప్పుడు నితీశ్ తనను తీవ్రంగా వ్యతిరేకించారన్న వాస్తవాన్ని పూర్తిగా విస్మరించడం వెనక బీహార్ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించారని చెప్పకతప్పదు. బిహార్‌లో బీజేపీ ఎదుగుదలకు నితీశ్‌తో పొత్తు తప్పనిసరని ప్రధానమంత్రి గ్రహించారు. మరోమారు బీహార్‌లో ఎన్‌డిఎ విజయం సాధిస్తే.. సమీప భవిష్యత్తులో బిహార్‌లో కూడా ఏక్‌నాథ్ షిండే లాంటి తిరుగుబాటు సంభవించే అవకాశం లేకపోలేదు. అయినా ప్రస్తుతానికి మాత్రం బీజేపీ ఎన్నికల విజయాలకు నితీశ్‌కుమార్ ఆవశ్యకత అమితంగా ఉన్నది. లాలూప్రసాద్ యాదవ్‌తో ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనత పార్టీతో నితీశ్ జతకట్టంలో ఆయన స్వార్థం కూడా ఉంది. నిరంతరాయంగా బీహార్ సిఎంగా నిలిచిపోవాలన్న ఆయన కాంక్షను కాదనలేం. రాజకీయ సౌలభ్యం కోసమే ఆయన మళ్లీ మోదీతో చేయి కలిపారు. అలాగని బీజేపీకి నితీశ్ కుమార్ పట్ల ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. 2013లో ప్రధానమంత్రి పదవికి అవసరమైన అర్హతలు నరేంద్ర మోదీకి లేనేలేవని తొట్టతొలుత నిరసన తెలిపిన నేత నితీశ్‌కుమార్. ఈ విషయాన్ని బీజేపీ మరచిపోయి ఉండదు. అయితే బిహార్‌లో ఎన్డీఏకు సమర్థంగా నేతృత్వం వహించగల నాయకుడు మరొకరు లేరన్న వాస్తవమూ బీజేపీకి బాగా తెలుసు. నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా మరెవ్వరూ లేనందునే బీజేపీ ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తోంది. వయసు మీదపడడంతో నితీశ్ కుమార్ కూడా తప్పని పరిస్థితుల్లో మోదీయే సర్వం అయిన ఢిల్లీ దర్బార్‌కు విధేయుడుగా ఉంటూ వస్తున్నారు. అయితే మారుతున్న కలానుగుణంగా బిహార్ ఓటర్లలో అత్యధికులు సైతం మౌలిక మార్పులు కోరుకుంటున్నారు. మరి ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సురాజ్ పార్టీకి వారు ఓటు వేస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. తేజస్వి యాదవ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. ఇకపోతే బీహార్ ఓటర్ల సవర్ణ రచ్చ కూడా చర్చకు దారితీస్తోంది. ఎంఐఎం కూడా ముస్లిం డామినేట్ ఉన్న ప్రాంతాల్లో బరిలోకి దిగింది. ఈ క్రమంలో బీహార్ ఎన్నికలు ఎవరికి మొగ్గు చూపుతాయి, ప్రజలు ఆలోచన ఏ విధంగా ఉందన్నది కూడా అంతుచిక్కడం లేదు. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడంలో నితీశ్ రికార్డు సృష్టించారు. ఇప్పటికి మొత్తం తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ బిహార్‌కు ఆయన నాయకత్వం తప్పనిసరి అని పలువురు, ముఖ్యంగా బీజేపీ భావిస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం కొత్త తరం బిహారీ రాజకీయ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌ను ప్రోత్సహించడం ద్వారా నితీశ్ స్థాయిని తగ్గించేం దుకు బీజేపీ ప్రయత్నించింది. నితీశ్ ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా జనతాదళ్ (యునైటెడ్) పార్టీ ఓటర్లను తనవైపు తిప్పుకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. గత శాసనసభ ఎన్నికల్లో జనతాదళ్(యు) కేవలం 43 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగా బీజేపీ 74 నియోజక వర్గాలలో జయపతాక నెగురవేసింది. అయినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేందుకు బీజేపీ సంకోచించింది. తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసేందుకు సుముఖత చూపలేదు. నితీశ్ కుమార్ అపరచాణక్యుడు. బీజేపీ ఎత్తుగడలను అర్థం చేసుకు న్నారు. ఆ పార్టీతో పొత్తును కొనసాగించడం ప్రమాదకరమని భావించారు. మహారాష్ట్రలో శివసేనను నిలువు నా చీల్చివేసిన రీతిలో బిహార్‌లో తన పార్టీని బీజేపీ చీల్చకుండా ఉంటుందా అని నితీశ్ ఆలోచించారు. అందుకే బిజెపిని తన దగ్గరే పెట్టుకుని జాగ్రత్తగా ఉంటున్నారు. అయితే ఈసారి ఆయన పదోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తారా లేదా అన్నది చూడాలి. ఈక్రమంలో తేజస్వీ యాదవ్ సిఎం కావడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు.

# గంజాయి వ్యతిరేక కమిటీ సమావేశాన్ని జయప్రదం చెయ్యండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

మంగళవారం నాడు సిపిఐ కార్యాలయంలో నిర్వహించబోతున్న అఖిల పక్షాల, బస్తి కమిటీ ల సమావేశాన్ని జయప్రదం చెయ్యాల్సిందిగా నేడు జగతగిరిగుట్ట లో గుట్ట ఇన్స్పెక్టర్ వెంకటేష్ కి,కార్పొరేటర్ జగన్ కి,కాంగ్రెస్ నాయకులు సాయి పంతులకు, జగతగిరిగుట్ట బస్తి పెద్దలకు,మైసమ్మ నగర్ ఏ,బి బ్లాక్ శ్రీనివాస్ నగర్,లెనిన్ నగర్ మక్దుమ్ నగర్ బస్తి పెద్దలకు ఆహ్వాన పత్రిక కరపత్రాన్ని ఇచ్చి సమావేశనికి హాజరు కావాల్సిందిగా కోరడం జరిగింది.ఈ సందర్భంగా అందరు మాట్లాడుతూ మంచి కార్యక్రమామని ఇలాంటి సమావేశాలను నిర్వహించడం శుభపరిణామని కావున అందరం హాజరై సమావేశాన్ని జయప్రదం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్,ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్, ప్రజానాట్యమండలి బాబు,పార్టీ నాయకులు వెంకటేష్,జంబూ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# పాడైన రెండు కిడ్నీలు..

- దాతల సాయం కోసం నిరుపేద బాధితుడి ఎదురుచూపు
- కిడ్నీ మార్పిడికి 15 లక్షలు ఖర్చు అవుతుందన్న డాక్టర్లు
- దాతలు స్పందించి ఆదుకోవాలని కోరుతున్న బాధితుడు, కుటుంబ సభ్యులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి రెండు కిడ్నీలు పాడైపోవడంతో చికిత్స చేయించుకునేందుకు చేతిలో చిల్లి గవ్వలేక దిక్కుతోచని స్థితిలో సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా దారూర్ మండలం తరిగోపుల గ్రామానికి చెందిన ఎరుకల మల్లేశం (27) కొన్ని ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దగ్గరలో ఉన్న అనేక ఆసుపత్రుల్లో చికిత్స కొరకు వెళ్ళగా రెండు కిడ్నీలు పాడయ్యాయని వైద్యులు నిర్ధారించారు.దీంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు టెస్ట్ చేసి కిడ్నీ మార్పిడి చేయాలని లేదంటే ప్రాణానికి ప్రమాదమని చెప్పారు.అందుకు గాను 15 లక్షల రూపాయలు ఖర్చవుతుందని తేల్చి చెప్పారు. డబ్బులు లేక చికిత్స చేసుకోలేని దీనస్థితిలో ఉన్న బాధితుడు ఉండగా..దాతలు ఎవరైనా స్పందించి మల్లేశం ప్రాణాలు కాపాడాలని అతడి భార్య,మామలు,కుటుంబీకులు వేడుకుంటున్నారు.తనకు ఏమైనా నా భార్య,ఏడాది పసిపాప బ్రతుకు దెరువు ప్రశ్నార్ధకంగా మారుతుందని బాధితుడు ఎరుకల మల్లేష్ చేతులు జోడించి దాతల సాయం కొరకు వేడుకుంటున్నాడు. దాతలు ఎవరైనా సాయం చేయాలనుకుంటే బాధితుడి ఫోన్ పే మరియు గూగుల్ పే నంబరు: 7893427405 లో సాయం అందించాలని బాధితుడు వేడుకుంటున్నాడు.



# ప్రమాదాల నివారణకై షణ్ముఖ పీఠం దగ్గర స్పీడ్ బ్రేకర్లు లు వేయండి

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిద్దునోళ్ల సంజీవరెడ్డి

## ప్రజావాణి లో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేత

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 125 డివిజన్ గాజులరామారం డివిజన్ పరిధిలో పలు సమస్యలపై ప్రజావాణి లో వినతిపత్రం అందజేసినట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దునోళ్ల సంజీవరెడ్డి తెలిపారు.షిరిడిల్స్ పక్కన నంది హిల్స్ లో స్ట్రీట్ లైట్ ల గురించి మరియు దేవేందర్ నగర్ కైసర్ నగర్ షణ్ముఖ పీఠం దగ్గర యాక్సిడెంట్ లు చాలా జరుగుతున్నాయి కాబట్టి అక్కడ రెండు స్పీడ్ బ్రేకర్లు లు వేయమని అడగడం జరిగిందన్నారు. దానికి వెంటనే స్పందించి ఎ ఇ తిరుపతి స్పందించరన్నారు. క జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఎల్ పి మల్లారెడ్డి సైతం సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.







# మహిళల పారిశుద్ధ్య సిబ్బందులపై అధికారుల వేదింపులపై సమగ్ర విచారణ జరిపించాలి

## సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్

## మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ కి ప్రజావాణిలో వినతి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న మహిళల పారిశుద్ధ్య సిబ్బందులపై అధికారుల వేదింపులపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యం లోనిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ కి ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న మహిళల పారిశుద్ధ్య సిబ్బందుల పై అధికారుల వేధింపులు జరుగు తున్నాయని న్యూస్ పేపర్లలో వచ్చిన కథనాలపై విచారణ జరిపించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో మహిళల వేదింపులు విషయంలో ఓ అధికారిని బదిలీ చేసిన ఘటన కూడా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే జరిగిందని గుర్తు చేశారు. మహిళాల ఉద్యోగులు కార్మికులకు భద్రత కల్పించవలసిన అధికారులే వేధింపులకు గురి చేయడం సరి కాదన్నారు. అధికారులపై అనేక ఆరోపణలు వస్తున్న విచారణ చేసి ఎందుకు చర్యలు చేపట్టట్లేదని డిమాండ్ చేశారు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య ఉద్యోగులు, కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్టు తెలిసినప్పటికీ అధికారులు




మాత్రం ఆ సమస్యల్ని పరిష్కరించట్లేదు నిర్లక్ష్యం వహిస్తున్నట్టు కనబడుతోంది, మహిళలను అధికారులు వేధిస్తున్నారని పేపర్లలో న్యూస్ వచ్చిన కూడా స్పందించకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు, మహిళల వేధింపుల విషయంలో సీరియస్గా ఇప్పటివరకు విచారణ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, మహిళల పారిశుద్ధ్య సిబ్బందులపై అధికారుల వేధింపు లపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు చేపట్టవలసిందిగా డిమాండ్ చేశారు, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమం తీసుకుంటామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు బాచుపల్లి మండల నాయకులు పి.స్వామి, సిఐటియు నాయకులు బాల పేరు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పౌరసరఫరాల సహకార సంబంధిత కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం హైద్రాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్రం లోని అన్ని జిల్లాల కలెక్టర్లు,పౌర సరఫరాల, సహకార,సంబంధిత అధికారులతో ధాన్యం,కాటన్, సోయా, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్ , సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , పాల్గొన్నారు, ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని, కేంద్రాలలో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీస్, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.వచ్చే మూడు నాలుగు వారాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, అంశాలపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే ధాన్యం సేకరణ కొనుగోళ్ల విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు, వీడియో కాన్ఫరెన్స్




అనంతరం సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.సమావేశం లో రెవిన్యూ అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, వ్యవసాయ అధికారి రాజారత్నం, సివిల్ సప్లై డిస్టిక్ మేనేజర్ మోహన్ కృష్ణ, సివిల్ సప్లై అధికారి సుదర్శన్, మార్క్ ఫెడ్ డి యం మీనా , మార్కెట్ అధికారి సారంగా పాణి , రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పరిగిలో బిసి కులాల, బి సి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

పరిగి నియోజకవర్గం డాక్టర్ జగన్మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ కులాల బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు , పరిగి కాంటెస్టేడ్ ఎమ్మెల్యేబేరి రామ చంద్ర యాదవ్. ఆదివారం నాడు జగన్ ఆధ్వర్యంలో వారి స్కూల్ ఆవరణలో బిసి కులాల, బిసి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం అద్భుతమైన రీతిలో జరిగింది. ఇందులో బీసీ ముఖ్య నాయకులు పెద్దలు సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అందరూ హాజరై తమ తమ అభిప్రాయాలను ప్రసంగ రూపంలో చెప్పడం జరిగింది ప్రసంగించిన వారిలో పెద్దలు లాల్ కృష్ణ ప్రసాద్ డాక్టర్ జగన్మోహన్ ముదిరాజ్ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, ఆనంద్ గౌడ్, సదానందం, వెంకటేశం, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కె సాయన్న ముదిరాజ్, వికారాబాద్ జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు శంకర్ యాదవ్ అందరూ ప్రసంగిస్తూ తమ తమ అభిప్రాయాలను భవిష్య ప్రణాళిక గురించి పేర్కొనడం జరిగింది మొట్టమొదట జే ఏ సీ ఏర్పాటు చేయాలని పరిగి నియోజకవర్గంలోని ఏడు మండలాలు అన్ని గ్రామాలు కమిటీలు వేసుకొని పరిగి నియోజకవర్గాన్ని బీసీలు కైవసం చేసుకునే విధంగా కృషి చేయాలని పేర్కొనడం జరిగింది లక్ష మందితో బీసీ యొక్క సమావేశం పరిగిలో పెడదామని పెద్దలందరూ చెప్పడం విశేషం. జే ఏ సి, ఏర్పాటు తో అధికారం ముఖ్యం పరిగి లో బీసీ జెండా ఎగురవేసి ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం అని నినాదాలు చేశారు. హైదరాబాదు నుండి వచ్చిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్రం తరువాత కూడా బీసీలకు ఎక్కడ న్యాయం జరగలేదు. విద్యా ఉద్యోగం ఉపాధి ముఖ్యం. యువత పేదలు ఆత్మహత్య చేసుకుంటున్నారు .సర్పంచ్ నుండి పార్లమెంట్ వరకు కూడా రిజర్వేషన్ లేక మనకు చాలా అన్యాయం జరిగిందని , ఐకమత్యమే మనకు బలం బీసీ నాయకులు ముందు ఏకంకండి ముందుకు రండి పరిగి నియోజకవర్గంలో




కమిటీలు వేసుకొనిబి.సీ. జేఏసీ ద్వారా గ్రామస్థాయి నుండి పరిగి పట్టణం వరకు అందరూ ఏకమైతే తప్ప ఈ అగ్రవర్ణాల వాళ్ళు అతి నూతనమైన ట్రిక్కులతో మనల్ని అణచివేస్తున్నారు. బానిసత్వం వీడండి వర్ణాల వారికి జై కొట్టి జెండా మేయడం మానండి స్వార్థం మనల్ని ముందుకు రానివ్వదు. అందుకే దయచేసి ప్రతి ఒక్కరు బీసీ కులాలు సంఘాల నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొనాలని గ్రామస్థాయి నుంచి పార్లమెంట్ వరకు చట్టసభల్లోను మన 54.8 శాతం ఉన్న బీసీలు 50% రిజర్వేషన్ కావాలని డిమాండ్ తో అధికారమే అంతిమ లక్ష్యంగా ముందుకు పోదామని పరిగి నియోజకవర్గం పిలుపునిస్తూ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ వాళ్ళు కూడా మాకు సహకరించి బహుజన రాజ్యం సాధిద్దామని పేర్కొనడం జరిగింది రామచందర్ యాదవ్ మాట్లాడుతూ 50 6% ముస్లింలను కలుపుకొని ప్రభుత్వమే తేల్చింది కాబట్టి వాళ్లను కూడా మనం కలుపుకుందాం అధికారంలో భోజనాలు అందరు పంచుకుందాం. ఈ అగ్రవర్ణాలు చేస్తున్న అన్యాయాన్ని ఎదిరించి పోరాటమే అంతిమ లక్ష్యం అని చెప్పడం జరిగింది. విద్య వైద్యం ఉచితం ఉన్నను మనకి ఎక్కడ న్యాయం జరగలేదు లక్షల్లో లక్షలు ఉన్నాయి కార్పొరేట్ ఆసుపత్రిలో ఖర్చులు భరించడం పేదలుగా ఉన్న బీసీలకు సాధ్యం కాదు కాబట్టి ప్రభుత్వ హాస్పిటల్ ను కూడా కార్పొరేట్ స్థాయిలో

# భట్రాజు కులస్తులకు అండగా ఉంటా

## మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్..

## ఘనంగా వనభోజన మహోత్స వేడుకలు..

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

భట్రాజు కులస్తులు చట్టసభలలో ప్రాతినిధ్యం వహించాలని ఆ దిశగా సంఘటితమవ్వాలని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం గాజుల రామారం డివిజన్ పరిధి నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ప్రాంగణంలో భట్రాజు సంఘం మేడ్చల్ జిల్లా శాఖ,కుత్బుల్లాపూర్ శాఖ ల ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనం మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భట్టు దీవెన బ్రహ్మ దీవెన అని పండిత విద్వాంసులుగా ఎంతో ప్రాచుర్యం గల కులమన్నారు.కులస్తులందరూ సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.చట్టసభల్లో ప్రతినిధ్యం వహించి ఆ దిశగా ఐక్యం కావాలని సూచించారు.భట్రాజు సంఘ భవన నిర్మాణం కోసం తన వంతు సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.వనభోజన వేడుకలు ఐక్యతకు నిదర్శమన్నారు.మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కూరపాటి కరుణాకర్ రాజు,లోలబట్టు కృష్ణంరాజు లు మాట్లాడుతూ కులస్తులందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలనే సంకల్పంతో ఇటువంటి వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం కీర్తి శేషులు వూడిమూడి విజయలక్ష్మి నారాయణరాజు శారద దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఊడిమూడి రాఘవరాజు తోపాటు కృషి హై స్కూల్ అధినేత పోరంకి శ్యామ్ ప్రసాద్ రాజు వారి అమ్మ వనజ కుమారి గారి జ్ఞాపకార్థం ఇంటర్,డిగ్రీ బీ.టెక్ లలో ఉత్తమ ఫలితాలు సాధించిన భట్రాజు కుల



విద్యార్థులకు "మెరిట్ విద్య స్కాలర్షిప్" లను గాజుల రామరం కార్పొరేటర్ రావుల శేషగిరి,బిజెపి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె.శేఖర్ యాదవ్,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి,సంఘ సభ్యులతో కలిసి ఎంపీ.చేతుల మీదుగా అందజేశారు.అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వి.వి.ఎల్. నరసింహారాజు,చక్రాల రేవతి నంద్ భట్,జిల్లా కోశాధికారి ఏనుగుదాటి శివాజీ రాజు,సంఘ సభ్యులు సరికొండ శ్రీని వాస రాజు,వీణ వీరంరాజు,వెంగల్ రాజు శ్రీనివాసరాజు,వి.వి.రాఘవ రాజు, మోగసాటి సుధీర్ కుమార్ రాజు, వేమరాజు శేషం రాజు,బాహటం కృష్ణార్జున రాజు,దురేందర్ రాజు,కూరపాటి శ్రీ రామరాజు,సరస్వతి నరేందర్ రాజు,సరస్వతి అశోక్ రాజు, కుత్బుల్లాపూర్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, తంగేళ్ల రాధాకృష్ణ భట్,సరికొండ పాప రాజు,మహిళ ప్రతినిధులు ఏనుగుదాటి పరమేశ్వరి,తంగేళ్ల సుజాత,ఊడిమూడి సత్యవాణి సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

# చౌక ధరల దుకాణల ద్వారా వినియోగదారులకు పర్యావరణ రహిత సంచులు పంపిణీ

## లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న టిపిసిసి మాజీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు.

**నీలగిరి వార్తహుజూర్ నగర్**

పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని నెంబర్ 28 ప్రభుత్వ రేషన్ చౌక ధరల దుకాణంలో సోమవారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ వినియోగదా రులకు పర్యావరణ రహిత సంచులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో నిరుపేద ప్రజలకు మన దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వని విధంగా సంక్షేమ పథకాలు, తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తూ,నూతనంగా తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేస్తూ పర్యావరణ రహితంగా ఉండటం కోసం



రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం పరంగా రేషన్ డీలర్ల ద్వారా సంచులను కూడా పంపిణీ చేయటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు పట్టణ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య,ఎం.ఏ అబ్దుల్ మజీద్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బొడ్డు గోవిందరావు,ముషం సత్యనారాయణ,పి రామ్మూర్తి,గంజి శివ, గుంజ శాంతి, సీతమ్మ, మమత,అనిత, జాఫర్, బి.ధనలక్ష్మి, లక్ష్మమ్మ,సరస్వతి, సుజాత, సుగుణ, వెంకట నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ అంగన్వాడి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో

**దేవరకొండ నీలగిరి వార్త**

ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ ఆధ్వర్యంలో దేవరకొండ 12 అంగన్వాడి అయ్యప్ప నగర్ లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని ,అప్పుడే వారు శారీరకంగా, మానసికంగా ఎదుగుతారని వివరించడం జరిగింది. అలాగే సోషల్ మీడియా, లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా, అక్రమ దత్తత విషయాలపై అవగాహన కల్పించారు. సూపర్వైజర్ ఎం. విజయలక్ష్మి మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా వచ్చిన కారణంగా మన చుట్టూ ఉన్నటువంటి పరిసరాల పరిశుభ్రత గురించి ,వ్యక్తిగత పరిశుభ్రత గురించి, అలాగే కరెంట్ షార్ట్ రాకుండా తీసుకోవాల్సిన విషయాలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వినోద ,ఆయ సులోచన తల్లులు పాల్గొన్నారు అలాగే శకృతండ గ్రామపంచాయతీ పరిధిలో గల మూడవత్ అనుష బాలు,మూడవ కాన్పు లో కూడా ఆడపిల్లకు దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ లో జన్మనివ్వడం జరిగింది ,సిడిపిఓ మరియు సూపర్వైజర్ అంగన్వాడి టీచర్ దేవి ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి వారికి మూడవ కాన్పులో ఆడపిల్లైన అధైర్యపడవద్దని వారికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుందని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది







# ఆకుపాముల మాంటిసోరి స్కూల్ నందు"రోడ్డు నిబంధనలు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: నవంబర్ 10**

మునగాల:ఎస్పీ కె నరసింహ ఐ.పి.ఎస్. గారిఆదేశాల మేరకు మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ మండల పరిధి లోని, ఆకుపాముల లోని మాంటిస్సోరి పాఠశాల లో షీ టీమ్స్, సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలపైన,పోలీసు కళాభృందంతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగినది.ఎస్సై బి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ,జిల్లాఎస్పీ కే నరసింహ ఐ.పి.ఎస్.గారి అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై,రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు.ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు,మానసిక స్థైర్యాన్ని సమస్యలను అధిగమించే ధైర్యాన్ని కలిగి ఉండాలని తెలియజేశారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు,బ్యాంక్ ఖాతా,ఏటీఎంకార్డ్ వివరాలు,ఓ.టి.పి.వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలనిఅన్నారు. అలాగేవేధింపులపై 100కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి,ఉన్నతవిద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి.పి.లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.యువత చెడువ్యసనాల బారిన పడొద్దు అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారుచక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు,ఈకార్యక్రమంలో,మాంటిస్సోరి పాఠశాల ప్రిన్సిపల్ లీమా రోస్, డైరెక్టర్



వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ వీరన్న,కానిస్టేబుల్ మునీర్,కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి, సత్యం, కృష్ణ,నాగార్జున విద్యార్థిని, విద్యార్థులు మరియు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి జనం బాట ను విజయవంతం చేద్దాం

## మన అశోక్ యాదవ్

**దేవరకొండ నీలగిరి వార్త**



తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత జాగృతి జనం బాట పేరుతో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల పర్యటన కొనసాగిస్తున్నా విషయం ప్రజలందరికి విధితమే అందులో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోని నక్కల గండి ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శిస్తున్న ట్లు జాగృతి రాష్ట్ర కార్యదర్శి మన అశోక్ యాదవ్ తెలిపారు .ఈ ప్రాంతంలో ఉన్నటు వంటి ముంపు బాధితులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గా తెలిపారు. మంగళవారం ఉదయం చింతపల్లి సాయిబాబా దేవాలయం లో పూజా కార్యక్రమాన్ని ముగించుకొని మంగళవారం ఉదయం 11 గంటలకు దేవరకొండ నియోజకవర్గం లోని నక్కలగండి ప్రాజెక్టు వద్దకు రాబో తున్నారు ప్రాజెక్టులో ముంపుకు గురైన నక్కలగండి తండా, మోత్యతండా, తెల్దారిపల్లి, మర్లపాడు తండా గ్రామాలకి సంబందించిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రాజెక్టు వద్ద నిర్వహించబోతున్నారు. కావున ఈ కార్యక్రమానికి నియోజకవర్గం లోని విద్యావంతులు, యువకులు, మేధావులు, విద్యార్థులు అధికసంఖ్య లో పాల్గొని కల్వకుంట్ల కవితక్క పర్యటనను విజయవంతం చేయాలని స్థానికంగా జరిగిన విలేకరుల సమావే శంలో వారు కోరారు ఈ యొక్క సమావేశంలో తెలంగాణ జాగృతి బంజారా విభాగం రాష్ట్ర అధ్యక్షులు కేతావత్ రవీందర్ నాయక్ తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు లకుమాల మల్లయ్య విద్యార్థి నాయకుల అరుణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం సాహితీ సమాజానికి తీరని లోటు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**గట్టుప్పల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 10:**



తెలంగాణ ప్రజానీకాన్ని తన కలంతో జాగృతం చేస్తూ ఉద్యమాన్ని ఉధ్రూతలూ పించిన ప్రజాకవి అందెశ్రీ మరణ తెలంగాణ సాహితీ సమాజానికి తీరనిలోటని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంతాపం వ్యక్తం చేస్తూ ప్రకటనలోతెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ గొప్పతనాన్ని తన జయ జయహే తెలంగాణ గేయం ద్వారా భవిష్యత్ తరాలకు అందించి, మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అంటూ ప్రస్తుత సమాజంలో మనిషి వైఖరిని తన పాట రూపంలో చెప్పిన ప్రజా కవి అందెశ్రీ ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో మేము ఒకవైపు పార్లమెంట్ లో కొట్లాడుతుంటే, మరో వైపు క్షేత్ర స్థాయి లో తన పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని నింపి తెలంగాణ ప్రజలను ఒక్కతాటిపైకి తీసు కురావడంలో ఆయన కలం కీలక పాత్ర పోషించిందన్నారు.. తెలంగాణ యాసను తెలంగాణ భాషను వక్రీకరించి హేళన చేస్తున్న సందర్భంలో తెలంగాణ ప్రాంత గొప్ప తనాన్ని తెలంగాణ మట్టి పరిమళాలను తన రచనలతో సమాజానికి చాటి చెప్పిన గొప్ప కవి అందెశ్రీ అని అన్నారు.అందెశ్రీ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, అయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు.

# అందే శ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు

**దేవరకొండ నీలగిరి వార్త**

కవి గాయకుడు తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప వాగ్గేయ కారుడు అందెశ్రీ మరణం తీరని లోటని సాంస్కృతిక సాహితీ సమైక్య అభిప్రాయ పడింది. ఈ సందర్భంగా ఆయన పాడిన జయ జయహే తెలంగాణ మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు అంటూ ప్రశ్నించిన ఆ స్వరం నేడు మూగబోయిందని సమాఖ్య సభ్యులు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ నివాళులు అర్పించారు. ఎన్నో గీతాలు చేసిన మహనీయుడైన తెలంగాణ ముద్దుబిడ్డ గొప్ప రచయిత అని సంస్కృతిక సాహితీ సమాఖ్య సభ్యులు వనం చంద్రమౌళి డాక్టర్ సుజాత శేఖర్, సముద్రాల ధనంజయ వాస నారాయణ తదితరులు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# అందే శ్రీ మరణం తెలంగాణ పల్లె పాటలకు తీరని లోటు

## అందే శ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు

## సంతాపం వ్యక్తం చేసిన పట్టణ పద్మశాలి మహిళా సంఘం

**దేవరకొండ నీలగిరి వార్త**

కవి గాయకుడు తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప వాగ్గేయ కారుడు అందెశ్రీ మరణం తీరని లోటని దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం అభిప్రాయ పడింది. ఈ సందర్భంగా ఆయన పాడిన జయ జయహే తెలంగాణ, మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు అంటూ సమాజాన్ని ప్రశ్నించిన ఆ స్వరం నేడు మూగబోయిందని సమాఖ్య సభ్యులు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ నివాళులు అర్పించారు. ఎన్నో గీతాలు పాడిన మహనీయుడైన తెలంగాణ ముద్దుబిడ్డ గొప్ప కవి రచయిత అని దేవరకొండ పద్మశాలి మహిళా సంఘం సభ్యులు తదితరులు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# రక్తదానం ప్రపంచవ్యాప్తంగా ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు సహాయపడుతుంది

## జనచైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి.

**నీలగిరి వార్తహుజూర్ నగర్**



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజ కవర్గ కేంద్రంలోని ప్రయివేట్ హాస్పిటల్ లో ఒక పెద్దావిడకు రక్తం తక్కువగా ఉందని, అత్యవసరంగా 'ఏ' పాజిటివ్ రక్తం కావాలని జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు పారా. సాయి, పిల్లి.శివశంకర్ లకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన జనచైతన్య ట్రస్ట్ అధ్య క్షుడు పారా.సాయి 'ఏ' పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ కటారి లిఖిత్ తో మాట్లాడి సోమవారం రక్తదానం చేయించడం జరిగింది.ఈ సంద ర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు పారా.సాయి మాట్లా డుతూ రక్తదానం అనేది చాలా గొప్ప పనని, మానవులు రక్తాన్ని సృష్టించలేమని,కేవలం దా నం మాత్రమే చేయగలమని, ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు, మూడు మార్లు రక్తదానం చేయవచ్చునని, రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని,రక్తదానం చేసిన కటారి.లిఖిత్ కి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.రక్తదానానికి కులం లేదని,మతం లేదని అన్నారు. ప్రజలకు,యువతకు రక్తదానం చేయడం పట్ల ఇంకా అవగాహన కల్పిస్తూ, ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి,పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్,నవీన్,కాశి విశ్వనాథ్,కె. సాయి, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# "పేదింటి విద్యా కుసుమం ఎంబిబిఎస్ లో స్టేట్ ర్యాంక్ సాధించిన లంజపల్లి సౌజన్యకు

## "కానిస్టేబుల్ రాజుల నరేష్ యాదవ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 10**

మునగాల: పేదరికంని జయించి విద్యాలో ఎంబిబిఎస్ ఎంట్రన్స్ పరీక్షలలో స్టేట్ లెవెల్ ర్యాంక్ 8 వేల620 ర్యాంకు సాధించిన మునగాల మండల కేంద్రాన్ని చెందిన లంజపల్లి సౌజన్యకు హైదరాబాదులో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఆకుపాముల గ్రామానికి చెందిన రాజుల నరేష్ యాదవ్ సౌజన్య పేదరికను చూసి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ సందర్భంగా సోమవారం నాడు బీ.సీ.విద్యార్థి సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామ కృష్ణ యాదవ్, బి.సి.విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ లు సౌజన్య ఇంటికి వెళ్లి రాజుల నరేష్ యాదవ్ ఇచ్చిన 10000 ను అంద జేశారు, ఈసందర్భంగావారు మాట్లాడుతూ,సౌజన్య విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ విద్య సంస్థల లో చదివి చదువుల తల్లిగా రాణించిందని సౌజన్య కుటుంబం పేదరికంలో ఉందని తల్లి కూడా చనిపోయిందని పేదింటి విద్యార్థి సౌజన్య భవిష్యత్తు కోసం దాతలు మానవత్వంతో ముందుకు రావాలని చదువుల తల్లిగా రాణిస్తున్న సౌజన్య కోసం సహాయం చేయదలచిన వారు సౌజన్య ఫోన్ పే నెంబర్ 8332875420,కు మానవత్వంతో సహాయం చేయాలనివారు అన్నారు, ఈకార్యక్రమంలో విద్యార్థిని తండ్రి లంజపల్లి నాగరాజు,పోలంపల్లి సతీష్ గౌడ్, సురగాని పరశురాం, నవీన్,నరేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# కుక్కల బీభత్సం 20 గొర్రెలు మృతి

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కేంద్రానికి చెందిన మెట్టెల వెంకన్న యాదవ్ కుటుంబానికి మీధి కుక్కలు దాడితో తీరని నష్టం వాటిల్లింది. ఆదివారం రాత్రి సమయంలో కుక్కలు గుంపు దాడి చేయడంతో సుమారు 20 గొర్రెలు మృతి చెందాయి ఈ ఘటనలో తమకు సుమారు 2.5 లక్షల పైగా నష్టం జరిగిందని బాధ్యులు కన్నీరుమున్నీరయ్యారు. నష్టపోయిన తమ కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు...



# ముదిగొండ వైన్‌షాప్స్ తరలింపు కొరకు గ్రామస్తులకి అండగా జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ

**ముదిగొండ, నవంబర్ 10, నీలగిరి వార్త.**



ముదిగొండ మండల కేంద్రంలోని ముదిగొండ గ్రామంలో నడి ఊర్లో ఉన్న వైన్‌షాప్స్ వల్ల అది కూడా కళాశాలకు హైస్కూల్ కి దగ్గర్లో ఉండటంవల్ల , విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే రైతు పనులకు వెళ్లే మహిళలు, స్కూల్ కాలేజీ కి వెళ్లే విద్యార్థులు ఈ దుకాణాల పక్కనుగా వెళ్లేటప్పుడు అసౌకర్యానికి గురవుతున్నారు. అలాగే ముదిగొండ మజీద్ కి పక్కనే ఈ వైన్‌షాప్స్ ఉండటం వల్ల ముందు బాబులు మద్యం బాటిల్స్ తో మజీద్ కి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో మద్యం సేవించడం వల్ల మజీద్‌కు వచ్చే ముస్లిం సోదరులు కూడా ఇబ్బంది పడుతున్నారు.ఈ నేపథ్యంలో గ్రామస్తులు, విద్యార్థులు, మజీద్ కమిటీ సభ్యులు కలిసి జాతీయ మానవ హక్కుల కమిటీ తరపున ముదిగొండ మండల అధ్యక్షుడు మల్లారపు ఉపేందర్ ఆధ్వర్యంలో కొండపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఎక్సైజ్ సీఐ రమేష్ డ్యూటీ నిమిత్తం బయట ఉండటంతో, ఫిర్యాదును ఎస్సై లతా కు అందజేశారు.గ్రామస్తులు వైన్‌షాప్స్‌ను ఊరి అవతలికి తరలించకపోతే భారీ స్థాయిలో ధర్నా చేపడతామని హెచ్చరించారు.

# కట్టకూరులో ఉత్సాహంగా బొడ్రాయి ముత్యాలమ్మ, ఆంజనేయస్వామి వార్షికోత్సవం

**ముదిగొండ, నవంబర్ 10 నీలగిరి వార్త:**



ముదిగొండ మండలంలోని కట్టకూరు గ్రామంలో బొడ్రాయి ముత్యాలమ్మ, ఆంజనేయ స్వామి మొదటి వార్షికోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు బోనాలు సమర్పించి, జలబిందేల కార్యక్రమం నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. చిన్నా పెద్దా అందరూ పాల్గొని ఈ ఉత్సవాన్ని విజయవంతం చేశారు. భక్తులు దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతులు ఇచ్చారు.గ్రామస్తుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమం కట్టకూరులో ఆనందం, ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.

# మాయం కాని మానవత్వం!

క్షరం కాని అక్షరాలు
ఆయన ఆయుధాలు

సామాజిక రుగ్మతలపై
సమర శంఖం పూరించాడు
అక్షరాల కక్షలలో విహరించాడు

సమాజ హితం కోరి
హితుడైన సామాజిక వాదిగా

వెన్నెల్లో అక్షరాలను నాటాడు
సెలయేటిలో మరిగించాడు
తుపాకులుగా తూటాలుగా మార్చి
తూనీగలతో సమరం చేయించాడు

మాయమైపోతున్నజి
మనిషిని ఒడిసి పట్టాడు
మానవత్వం పరిమళాన్ని వెదజల్లి
మహా మనిషిగా మాయమైపోయాడు



**కట్టెకోల చిన నరసయ్య**

**(అందెశ్రీకి అక్షర నివాళులు.......)**

# పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవ ఆహ్వానం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఈనెల 16న అనగా ఆదివారం రోజున ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చింతల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రవేశ ద్వారం, వాకింగ్ గ్రౌండ్ స్థలములో పద్మశాలి కార్తీక మాస వనభోజన మహోత్సవానికి మన ఎల్బీనగర్ లోని పద్మశాలి పరస్పర సహాయ సహకార పరపతి సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులతో సహా ఈ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా విజ్ఞప్తి.పద్మశాలి సేవా సంఘం ట్రస్టులి వ్యవస్థాపక సభ్యులు గోరంటల రాజు గోసికొండ సుధాకర్, ఆకేన వెంకటేశ్వర్లు, బైరి మురలీకృష్ణ, స్వర్గం దశరథం, గాదే ప్రభాకర్, బింగి మహేష్, బైరి సారంగపాణి సంఘ సబ్యులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**నవంబర్ -10:**

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల గ్రామానికి చెందిన గరికపాటి సరోజిని, తనకు రెండో లిస్టులో ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌజింగ్ కి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని అన్నారు. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి కొండి రేఖ, తాను ఇంటర్ చదివి, కంప్యూటర్ కోర్సు చేసినట్లు, అవుట్ సోర్సింగ్ లో ఏదేని ఉద్యోగం ఇప్పించగలందులకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం డిఆర్డీవో, పిడి మెప్మా, జిల్లా ఉపాధి అధికారులకు తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామం సర్వే నెం. 396లో స్మశాన వాటిక స్థల పరిష్కారం కోరుతూ కుల వివక్ష పోరాట సంఘం, ఖమ్మం జిల్లా కమిటీ దరఖాస్తు చేసుకోగా ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఏన్కూరు గ్రామానికి చెందిన నున్నా సావిత్రి, తన భర్త నున్నా వెంకయ్య పేర ఉన్నటువంటి వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా ఇతరుల పేర పట్టా చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు భూమి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్




కు రాస్తూ నిబంధన ప్రకారం తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మధిర మండలం నాగవరప్పాడు కు చెందిన వాడకప్పలా నాగార్జున రావు, తన పొలం సర్వే పూర్తి చేసి, సరిహద్దులను గుర్తించారని, గట్టురాళ్లను వేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మధిర తహసీల్దార్ కు రాస్తూ తగుచర్యకు కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామానికి చెందిన అమర నేని అప్పయ్య, తన కుమారుల నుండి మనోవర్తి కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా సంక్షేమ అధికారికి తగుచర్యకై కలె క్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్ర మంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణం గా కార్యాచరణ

**నగర మేయర్ గుండు సుధారాణి.**

**జన సంచార ప్రాంతాల్లో వీధి కుక్కలు సంచరించకుండా అనిమల్ వెల్ఫేర్ బోర్డు నిబంధనలు పాటించాలన్న మేయర్.**

**ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ శానిటేషన్ అధికారులతో సమావేశం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నగరం లోని జన సంచార ప్రాంతాల్లో వీధి కుక్కలు ఉండకుండా సుప్రీం కోర్టు మార్గ దర్శకాలకు అనుగుణం గా కార్యాచరణ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో వీధి కుక్కల నియంత్రణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు మేయర్ తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు నిబంధనలకు అనుగుణం గా నగరం లో జన సమూహ ప్రాంతాలైన పాఠశాలలు రైల్వే , బస్ స్టేషన్లు ,ఆసుపత్రులు పార్కులు, ఆలయాలు తదితర ప్రాంతాల్లో వీధి కుక్కలు సంచరించకుండా తగు చర్యలు చేపట్టాలని ఇటీవల సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిందని, అందుకు అను




గుణం గా అనిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా (ఏ డబ్ల్యూ బి ఐ)వారి సూచనలను పరిగణలోకి తీసుకొని బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడానికి ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ శానిటేషన్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఎస్ ఈ సత్యానారాయణ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపిన

**42వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాంగ్రెస్ పార్టీ నగర మహిళ ఉపాధ్యక్షురాలు కానుగంటి పద్మావతి సహదేవరావు దంపతుల.పెళ్లిరోజు సందర్భంగా దంపతులను. 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెరకొండ కరుణాకర్ నగర మహిళా ఉపాధ్యక్షురాలు భవాని శంకర ధర్మకర్త చిట్ల హేమలత. నగర మహిళా ఉపాధ్యక్షురాలు భక్తి స్వరూప. నగర మహిళా సభ్యురాలు అడుప లలిత. బక్కి కల్పన. కందగట్ల మమత. బజ్జూరి నిర్మల చిట్ల సంధ్యారాణి. డివిజన్ నాయకులు పాల రంజిత్ కుమార్. కలకోట్ల రమేష్. తదితరులు.శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి పూల బొకేనందించి వారిని అభినందించడం జరిగినది ఆ దంపతులకు భగవంతుడు ఆయురారోగ్యాలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.



# జోనల్ స్థాయి క్రీడల్లో ముదిగొండ గురుకుల విద్యార్థుల ప్రతిభ కిరణం

**ముదిగొండ, నవంబర్ 10,నీలగిరి వార్త:**

మహబూబాబాద్ జిల్లా మరిపెడలో ఈ నెల 6 నుండి 8 వరకు జరిగిన 11వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జోనల్ స్థాయి క్రీడల్లో ముదిగొండ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో మెడల్స్ సాధించారు. మధిర మండలం కృష్ణాపురం గ్రామంలోని ఈ పాఠశాల విద్యార్థులు కబడ్డీ అండర్-19 విభాగంలో మొదటి స్థానం, అండర్-17 విభాగంలో రెండవ స్థానం, ఫుట్‌బాల్ అండర్-17 విభాగంలో మొదటి స్థానం, అథ్లెటిక్స్‌లో రెండవ స్థానం, క్యారమ్స్‌లో మొదటి స్థానం సాధించి పాఠశాల పేరు గౌరవప్రదం చేశారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని సోమవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. టి. రాములు విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్. సతీష్, ఎస్.కె. మౌలాలి, సీనియర్ అధ్యాపకులు రామయ్య, సుధాకర్, రామాచారి, అంజయ్య, బుచ్చయ్య, శ్యామ్‌సన్, కృష్ణమూర్తి, హరీ నవీన్, రామకృష తదితరులు పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ, “ఈ విజయాలు విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి ఫలితం. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలి” అని అన్నారు.




# అందెశ్రీ మరణం పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సంతాపం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ హఠాన్మరణం పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ సాధన కోసం సాగిన ఉద్యమంలో సాంస్కృతిక పోరాటంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు. అందెశ్రీ తెలంగాణ కోసం చేసిన సాంస్కృతిక పోరాటాన్ని, ఆయనతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. తెలంగాణ ఆత్మను పదాలలో బంధించి ప్రజల హృదయాల్లో నింపిన మహాకవి అందెశ్రీ ఆయనతో నాకు, మా కుటుంబానికి ఉన్న అనుబంధం ఎన్నటికీ మరువలేనిది అని డా. కడియం కావ్య పేర్కొన్నారు.ప్రజా కవిగా అందెశ్రీ ప్రజాకళలకు, ఉద్యమాలకు చేసిన సేవలు మరువరానివని, వారు లేని లోటు పూడ్చలేనిదని, ప్రజా కళాకారులకు కవులకు మరణం ఉండదనీ, ప్రజాకళలు వర్ధిల్లినంతకాలం ఆయన పేరు అజరామరంగా నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ఎంపీ డా.కడియం కావ్య తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# దాసరి లావణ్య ఎంగేజ్మెంట్ కు హాజరై ఆశీర్వచనాలు అందించిన కందాళ ఉపేందర్ రెడ్డి

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరు గ్రామవాసి దాసరి వెంకన్న-రజిని కూతురు లిలావణ్య -వంశీకృష్ణ ఎంగేజ్మెంట్ కార్యక్రమానకి హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించిన పాలేరు మాజీ శాసనసభ్యులు ఉపేందర్ రెడ్డి సురేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న మాజీ సర్పంచ్ లు బానోత్ కిషన్ నాయక్,రాయవరపు స్వాతి-రమేష్,కుంభం రామ -కిరణ్ రెడ్డి ఎస్సీ సెల్ గోపే రాము, గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి బాలకృష్ణ, వడ్త్యా సైదులు, బకతట్ల ఉప్పయ్య బులికొండ వెంకన్న, మక్కపల్లి రామకృష్ణ,యాకుబ్ పాషా,, నరసయ్య బారి రమేష్,బులికొండ శ్రీకాంత్, రెడ్డిమల్ల సంమంత్ రావు, జగిత్యా నాయక్, వడ్త్యా రాజేష్, ఉదయ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# 40వ డివిజన్ అర్ధాంతంగా నిలిచిపోయిన డ్రైన్ పనులను వెంటనే చేపట్టాలి

## గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో కమిషనర్ కి వినతిపత్రం అందించిన. స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

డివిజన్లోని ఉప్పరోని కుంట వద్ద నిలిచి పోయిన బాక్స్ డ్రైన్ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు మార్కింగ్ ఈనెల 23వ తారీకు లోపు ఇవ్వకుంటే 24వ తారీఖున మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ముందు ప్రజా ధర్నా చేపట్టుదామని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు సోమవారం రోజున జి డబ్ల్యూ ఎం సి గ్రీవెన్స్ సెల్ లో కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కి కార్పొరేటర్ మరుపల్ల రవి వినతిపత్రం ఇచ్చినారు రంగశాయి పేట నుండి వచ్చు మురుగునీరు వర్షం నీరు ఉప్పరోనికుంట నుండి ఎస్టిపి కి వెళ్ళు డ్రైనేజీ నిర్మాణం సరిగా లేక ఉర్సు హిందూ స్మశాన వాటిక లోకి తాళ్లపద్మావతి కాలేజీ డీకే నగర్ కాలనీ తో పాటు కొత్త కుమ్మరి వాడ ఉప్పరోని కుంట ప్రాంతాలన్నీయు జలమయమవుతున్నాయన్నారు ఉర్సు హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు జరపడానికి విచ్చేయు ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని కనీసం నిలబడడానికి కూడా చోటు లేకుండా ఉంటుందని స్మశాన వాటిక అంతయు బురద నీటితో నిండి ఉంటుంది గత మూడు సంవత్సరాల నుండి టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలియపరిచిన పట్టించుకోవడం లేదని అధికారుల నిర్లక్ష్యం మూలంగా స్మశాన



వాటిక కాలనీలు కాలేజీలు ఇండ్లు మునిగిపోతున్నాయన్నారు ఇప్పటికైనా కమిషనర్ చొరవ చూపి టౌన్ ప్లానింగ్ అధికారుల చే మార్కింగ్ ఇప్పించి డ్రైనేజీ పనులు ప్రారంభించడానికి తగు చొరవ చూపాలని కార్పొరేటర్ మరుపల్ల రవి కోరినారు మార్కింగ్ ఇచ్చి పనులు ప్రారంభించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన తెలిపినారు.

# మెట్రోలో ఉద్యోగం సాధించిన ట్రాన్స్ జెండర్

## రమేష్ నుంచి రుచితగామారిన వైనం

**నీలగిరి వార్త వైరాబీ/**



తన శరీరంలో వస్తున్న మార్పులకు భయపడి కొంతకాలం ఇంటి నుండి బయటకు రావటానికి జంకిన వ్యక్తి"చివరకు ట్రాంజెండర్ గా మారి హైదరాబాద్ మెట్రోలో సెక్యూరిటీ జాబ్ సాధించి తన పేరు రమేష్ నుండి రుచితగా మారి. అవయ లను జయాలుగా మార్చుకొని ఇప్పుడు పలువురికి ఆదర్శంగా నిలిచింది. మండల గన్నవరం గ్రామానికి చెందిన కోరే రుచిత 'రుచిత అలియాస్ రమేష్ పదవ తరగతి గన్నవరం గ్రామంలో చదివి'ఇంటర్ వైరాలో చదివింది. తన డిగ్రీ చదువుతున్న సమయంలో శరీరంలో వస్తున్న మార్పులను గమనించాడు. నాకు మహిళల లక్షణాలు వస్తున్నాయని తన చదువులకు దూరమయ్యాడు అంతేకాకుండా కొన్ని రోజులు ఇంట్లో నుండి బయటకు రావడానికి భయ పడిపోయావాడు. తన ఆర్థిక పరిస్థితి: పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో వరంగల్లోని కమ్యూనిటీ నీ సంప్రదించి. రమేష్ ఆపరేషన్ చేయించుకుని రుచితంగా మారాడు. తనకు తెలుగు. ఇంగ్లీషు .హిందీ మీద పట్టు ఉండటం. ట్రాన్స్ జెండర్ లకు ప్రభుత్వ ఉద్యోగ కల్పన కలిగిస్తుండడంతో హైదరాబాద్ మెట్రోలో సెక్యూరిటీగా దరఖాస్తు చేసుకుంది. దీంతో మెట్రోలో సెక్యూరిటీగా జాబ్ సాధించి. తన కలను నెరవేర్చుకుంది. ఇటు వల్లే మంత్రి అట్లూరి లక్ష్మణరావు చేతుల మీదగా నీయమక పత్రం అందుకుంది. ఎన్నో అవమానాలను భరించి ఆత్మవిశ్వాసంతో జాబ్ సాధించడం ఎంతో ఆనందంగా ఉందని కోరే రుచిత అంటుంది. ఆటు పోటు లను ఎదురుకొని ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు రుచితను అభినందిస్తున్నారు.

# దివ్వేల పూర్ణచందర్ కు "వాసవి మీడియా రత్న" 2025 అవార్డు..

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని సీనియర్ జర్నలిస్ట్ దివ్వేల పూర్ణచందర్ "వాసవి మీడియా రత్న – 2025" అవార్డు అందుకున్నారు. వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్య జర్నలిస్టులను "కలం యోధులకు అభినందన మందార మాల" పేరిట ఘనంగా సత్కరించారు. సికింద్రాబాద్ లోని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్.టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి, వీసీఐ అంతర్జాతీయ అధ్యక్షులు యిరుకుల్ల రామకృష్ణ చేతుల మీదుగా దివ్వేల పూర్ణచందర్ "వాసవి మీడియా రత్న" – 2025 అవార్డు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు దోసపాటి వెంకటేశ్వరరావు, సిద్ద సూర్యప్రకాష్ రావు, బోడ సూర్య ప్రకాష్, గార్లపాటి శ్రీనివాసులు, సుజాత రమేష్ బాబు, సీనియర్ జర్నలిస్ట్ అంజ య్య, డబ్ల్యుజెఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు. కాగా దివ్వేల పూర్ణచందర్ గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగంలో పని చేస్తూ, వివిధ సేవా సంస్థల్లో కీలకంగా వ్యవహరించడమే గాక సమాజ శ్రేయ స్సును కాంక్షిస్తూ ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణకు మొక్కల పంపిణీ, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. "వాసవి మీడియా రత్న – 2025" అవార్డు అందు కున్న దివ్వేల పూర్ణను వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్, ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్, ఆవోపా కాకతీయ, ధరణీసాయి సేవాసంఘ్, శ్రీ వెంగమాంబ సేవాసమితి ప్రతినిధులు అభినందించారు.



# శ్రీ భద్రకాళి అమ్మ వారి దేవాలయ ఆవరణంలో

## కార్తీక దీపోత్సవం తో పాటు భద్రేశ్వర స్వామికి అసంఖ్య రుద్రాక్షల అభిషేకం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ భద్రకాళి దేవస్థానంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ మంత్రి కమీషనర్ దేవాదాయ శాఖ వారి ఆదేశముల మేరకు దేవాలయములో కార్తీక దీపోత్సవం నిర్వహించారు. భద్రేశ్వర స్వామి వారికి అసంఖ్యాక రుద్రాక్షలతో అభిషేకం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా కూచిపూడి నృత్యం కర్ణాటక సంగీతం ఏర్పాటు చేయబడ్డాయి. అనంతరం దేవాలయమును సందర్శించిన నారీమణులకు దేవాలయ కార్య నిర్వాహణాధికారి రమణ సునీత వాయినములు అందచేశారు. ఈ కార్యక్ర మంలో భక్తులు మరియు శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.





# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ప్రభుత్వ చర్యలు






## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు.పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ,పీడీ డిఆర్డీఓ మేన శ్రీను, జిల్లా సివిల్ సప్లై అధికారి ఎండి వాజిద్ అలీ , వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాలోని మూడు మండలాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు

## కేంద్రమంత్రి బండి సంజయ్ పదవ తరగతి ఫీజు చెల్లింపు మోది గిఫ్ట్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి, కమలాపూర్, ఎల్కతుర్తి మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల పరీక్షా ఫీజును తన వేతన డబ్బులతో చెల్లించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మోదీ గిఫ్ట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల భవిష్యత్తు పట్ల సానుభూతితో, వారికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశ్యంతో బండి సంజయ్ కుమార్ ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ మేరకు బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి , కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగిడి కృష్ణారెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టర్ కి పరీక్షా ఫీజు మొత్తానికి సంబంధించిన చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంద్ర మధు , ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ , రుత్విక్ రెడ్డి పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభవిష్యత్తుకు తోడ్పడే విధంగా ముందడుగు వేసిన బండి సంజయ్ కుమార్ గారికి బీజేపీ హనుమకొండ జిల్లా తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి తెలిపారు.



MINISTER OF STATE FOR HOME AFFAIRS
GOVERNMENT OF INDIA

Date : 05-Nov-2025.

Dear Smt. Sneha Shabarish Ji,

In continuation to my D.O. letter No. MoS (Home) (BS)/ 3993856/157 dated 03.11.2025 regarding providing the details of bank account of your District for depositing the examination fees of students studying in 10th class.

2. It is to be informed that, I will be bearing the examination fees of students studying in class 10th in the four districts within my parliamentary constituency i.e, Karimnagar, Jagtial, Rajanna Siricilla and Hanumakonda from my Member of Parliament's salary account.

3. In this regard, it is requested to furnish the details of bank account in which the said amount to be deposited and also furnish the details of school wise 10th Class students details and total amount to be deposited at an early possible date.

With regards,

Yours sincerely,

(Bandi Sanjay Kumar)

Smt. Sneha Shabarish, IAS,
District Collector, Hanumakonda,
IDOC Hanumakonda Collectorate,
District-Hanumakonda, Telangana-506001
collector_hnk@telangana.gov.in

Office : Room No. 127, North Block, New Delhi-110 001 Tel. : 23094054 Fax : 23093549



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధికి మహార్దశ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది.ఆత్మకూరు మండల కేంద్రంలోని పలు గ్రామాలలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సోమవారం ఆత్మకూరు మండలం కొత్తగట్టు, గుడెప్పాడ్, హౌస్ బుజుర్గ్, కటాక్షపూర్, నీరుకుల్లా, పెంచికల పేట, కామారం, ఆత్మకూరు, అగ్రంపహాడ్, చౌళ్ళపల్లి గ్రామాలలో 1 కోటి 60 లక్షలతో చేపట్టిన సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తగట్టు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే మలకపేట గ్రామ శివారులోని వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి గ్రామానికి నాణ్యత మైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలకు నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అనంతరం అగ్రంపహాడ్ జాతర కమిటీ చైర్మన్ శ్రీ శీలం రమేష్ ని పరామర్శించారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## బంజారా సేవ సంఘ్ అధ్యక్షులు సురేందర్ రాథోడ్ కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే మదన్‌మోహన్ హాజరు

నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:

ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సురేందర్ రాథోడ్ కుమార్తె వివాహ వేడుక కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్‌మోహన్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలుపుతూ కొత్తగా వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిన దంపతులకు బహుమతిని అందజేసి, వారి భవిష్యత్తు సుఖ సంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు.



## ఎమ్మెల్యే ఇంట్లో పెళ్లి సందడి

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

కరీంనగర్ మాజీ మంత్రి ఎమ్మెల్యేగంగుల కమలాకర్ సోదరుడు ప్రముఖ వ్యాపారవేత్త గంగుల సుధాకర్ కుమారుడు గంగుల సాయి మనోజ్ వివాహము ఈనెల 13వ తారీఖున జరగనున్నది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేల సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ను వారి వారి కార్యాలయాల్లో కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి వివాహ వేడుకకు హాజరు కావలసిందిగా వారిని ఆహ్వానించిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వెంట తదితరులు పాల్గొన్నారు.



## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

### రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సాయికి సన్మానం

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం కుమారుడు వంగపల్లి మనీ సాయి వర్మ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నందుకు సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుడిసె సదానందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ సాయి వర్మ 2019-2023 సంవత్సరములో సీఎంఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్న సమయంలో స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ తరపున సమాజ సేవ చేసినందుకు తెలంగాణ రాష్ట్రం తరపున అవార్డు తీసుకోవడం ఆనందనీయమని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## ఎల్‌ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

### ప్రభుత్వం నుండి ఎల్‌ఓసి

### 2,75,000 లక్షల ఆర్థిక సహాయం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గానికి చెందిన పుష్ప అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2,75,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు కాగ ఎల్‌ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రేణికుంటలో బీజేపీ ఆధ్వర్యంలో సైకిల్ ల పంపిణి....

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

మోదీ గిఫ్ట్ పేరిట జాతీయ బీజేపీ నాయకులు,కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులు, విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను సోమవారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది పంపిణి చేసారు.రవాణా సౌకర్యాలు లేక పాఠశాలకు రానటువంటి విద్యార్థులకు సహాయం చేసే ఉద్దేశ్యం లో భాగంగా బండి సంజయ్ సైకిల్ లను ఉచితంగా ఇస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.సైకిల్ లే కాకుండా పరీక్ష రుసుం కూడా కేంద్ర మంత్రే చెల్లిస్తున్నాడని తెలిపారు. 10 వ తరగతి లో అత్యధిక మార్కులు సంపాదించి కేంద్ర మంత్రికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని సూచించారు.ఉచితంగా సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రికి విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు తమ్మనివేణి రాజు యాదవ్, జిల్లా ఓబీసీ ఈసి సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి,మండల నాయకులు జంగ సునీల్




రెడ్డి, కాల్వ శ్రీనివాస్, తమ్మనివేణి మహేష్, వర్ణ దేవేందర్ రెడ్డి,మారం శివ, రేగూరి సుగుణాకర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కమిటీ చైర్మన్ గోనెల కవిత, పాఠశాల సిబ్బంది, విధార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాయమైన మనిషి తనాన్ని పాటలో చూపిన అందెశ్రీ

### కొత్త అనిల్ కుమార్

### తెలంగాణరచయితల

### సంఘం కరీంనగర్

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

ప్రముఖ కవి,'జయ జయ హే తెలంగాణ..'ఉద్యమ గీత రచయిత, డా.అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ అభిమానులకు ఉద్యకారులకు తీవ్ర వేదనను మిగిల్చింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో, కవిగా తన పాటలతో, సాహిత్యంతో, కీలక పాత్ర పోషించిన అందెశ్రీ గారి సాహిత్యం జీవన వికాసానికి,సామాజిక చైతన్యానికి చుక్కాని లాగ నిలబడి ఆధునిక మానవ నడవడికి ఎంతో దోహదం చేసింది.ఒక అనాథగా మొదలైన అందె ఎల్లయ్య జీవితం కవిగా తన వాణిని వినిపిస్తూ అందె శ్రీ గా పేరు పొంది ఏ విధమైన చదువు లేకున్నా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందడమే కాకుండా ఎన్నో విశిష్టమైన పురస్కారాలు వరించిన ఈయనను భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ పొందే వరకు వారి కవితా ప్రవాహం ప్రజాయోగ్యం..గొర్ల కాపరిగా జీవిస్తూ పాటలు పాడుతున్న అందెశ్రీ ని శృంగేరి మఠానికి సంబంధించిన స్వామీ శంకర్ మహారాజ్ఎంతోప్రోత్సహించారు.ప్రకృతి,సామాజిక స్పృహ లాంటి అంశాలపై ఈయన గేయరచన చేయడమే కాదు అశువుగా కవిత్వం చెప్పటం అందెశ్రీ ప్రత్యేకత. ప్రముఖ నటుడు నిర్మాత నారాయణ మూర్తి ద్వారా సినీ రంగ ప్రవేశం చేసి 2006లో గంగ సినిమాకు గానూ నంది పురస్కారాన్ని అందుకున్నారు.ఎర్ర సముద్రం సినిమాలో వారు రాసిన మాయమైపోతుండమ్మా మనిషన్నవాడు అనే పాటతో సామాన్య జనులకు కూడా పరిచయం కావడమే కాకుండా ఆ పాటను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని విశ్వవిద్యాలయాల తెలుగు విషయం రెండో సంవత్సరం సిలబస్ లో చేర్చారు.బతుకమ్మ సినిమా కోసం ఈయన సంభాషణలు కూడా రాసారు.కరీంనగర్ తో అందెశ్రీ అనుబంధం..కవులు,ఉద్యమకారులకు నిలయమైన కరీంనగర్ తో అనుబంధం లేని సాహితీవేత్తలు,పోరాట యోధులు లేరనేది మనకు తెలుసు.అదే అనుబంధంతో అందెశ్రీ కరీంనగర్ కవులు రచయితలు అంటే ఎంతో అభిమానాన్ని చూపే వారు తెలంగాణ ఉద్యమ సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక ఏర్పాటు చేసిన కరీంనగర్ కవిత 2012 పుస్తకావిష్కరణకు



ముఖ్యతిథిగా తరువాత తెలంగాణ అవతరణ తరువాత 2014 లో ఒకసారి ఎన్నీల ముచ్చట్ల కోసం ఒకసారి వచ్చి వారికి కరీంనగర్ సాహితీ వేత్తలతో అన్న అనుబంధాన్ని ప్రకటించుకున్నారు అభ్యుదయ తాత్విక వచనాలతో ప్రతి మనిషి తన అసలు తత్వాన్ని తెలుసుకునే అమూల్యమైన విషయాలు ఎంతో సామాన్యమైన పదాలతో మనకు గొప్ప కవిత్వాన్ని అందించారు.వారి అక్షర చైతన్యం బలహీన వర్గాల బతుకుల్ని ప్రతిబింబిస్తూ ప్రజా వ్యతిరేక శక్తులపై ధిక్కార స్వరమై ప్రతిధ్వనించింది.ప్రకృతి తన ప్రాణం అని వారి ప్రతి మాటలో పాటలో నడవడిలో ప్రకటించిన అందెశ్రీ ఒక కూలీగా మేస్త్రీగా జీవన గమనాన్ని సాగిస్తూ అమూల్యమైన పాటలను,కవితలను సృజించి తెలం గాణ మాతృగీతాన్ని అందించిన మహా మనిషి అందెశ్రీ మనకు గర్వకారణం.జూలై 18, 1961 లో రేబర్తి గ్రామం,మద్దూరు మండలం,సిద్ధిపేట జిల్లాలో పుట్టిన అందెశ్రీ తన కలంతో అక్షర సంపద సృష్టించి కవితా ప్రవాహాన్ని తెలంగాణ నలు మూలల ప్రవహింప జేసి ప్రపంచ కవిగా మన గుండెల్లో అభిమానం సంపాదించుకుని నవంబర్ 10 2025 నాడు భౌతికంగా మన నుండి దూరం ఐనా.. తెలంగాణ మాతృగీతంలో మనకు నిత్యం దర్శనమిస్తారు

## భక్తుల ఇబ్బందులను ఎందుకు పట్టించుకోవడం లేదు

### పట్టణ బిజెపి అధ్యక్షుడు

### రాపెల్లి శ్రీధర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న ఆలయంలో భక్తులకు అందించాల్సిన మొక్కులు సేవలు దర్శనాల విషయంలో దేవస్థానం అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ విమర్శించారు సోమవారం స్థానిక పద్మశాలీ సంఘంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.భక్తులు ముందుగానే మొక్కులు పెట్టుకుని వస్తున్నా టికెట్లు సరిపోవడం లేదని జాగాలు అందుబాటులో లేవని చెప్పి భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు ఇది రాజన్న భక్తుల మనోభావాలను లెక్కచేయక పోవడమని మండిపడ్డారు ఇటీవల పత్రికల్లో న్యూస్ ఛానెళ్లలో వచ్చిన కథనాలపై ఆలయ ఈఓ స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.దేవాలయ ప్రతిష్టను కాపాడాల్సిన అధికారులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని,భక్తుల్లో అయోమయం పెరుగుతుందని ప్రశ్నించారు.ముఖ్యంగా కార్తీకమాసం సందర్భంగా కల్యాణ మొక్కులు, కోడె మొక్కులు, లింగార్చన మొక్కులు పెట్టుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని గుర్తుచేశారు. వారికి సరిపడా వసతులు, టికెట్ల వ్యవస్థ, క్రమబద్ధమైన దర్శనాల ఏర్పాట్లు దేవస్థానం



తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు.అభివృద్ధికి మేము అడ్డంకి కాదు. కానీ అభివృద్ధి పేరుతో భక్తులకు ఇబ్బందులు కలగకూడదు. దేవస్థానం తీసుకున్న నిర్ణయాలపై అధికారులు బహిరంగంగా వివరణ ఇవ్వాలని శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేగుల రాజకుమార్ వివేక్ రెడ్డి నామాల శేఖర్ రేగుల శ్రీకాంత్ అన్నం నరసయ్య డాక్టర్ వెంకన్న సగ్గ రాహుల్ మామిండ్ల లక్ష్మీరాజ్యం కృష్ణా ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ల సాధనకై ఈ నెల 14 న' బీసీల ధర్మ పోరాట దీక్షలు

### 16 న రన్ ఫర్ సోషల్ జస్టిస్

### 18 నఎంపీల తో బీసీల

### ములాఖత్ 23న అఖిలపక్ష

### సమావేశం రిజర్వేషన్లు భిక్ష

### కాదు-బీసీల హక్కుజనాభ

### దామాషాన వాట-కోటా ఇచ్చేధాక

### ఊరుకోం బీసీల రిజర్వేషన్ల

### సాధనకై జయశంకర్ సార్

### స్ఫూర్తితో కృషి చేయాలని

### విజ్ఞప్తిపొలాస నరేందర్ జిల్లా

### అధ్యక్షులు బీసీ సాధికారిత

### సంఘం ఉమ్మడి కరీంనగర్-

### ఉత్తర తెలంగాణ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు నీళ్ళు,నిధులు,నియమకాల్లో,తీవ్ర నష్టం జరుగుతుందని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ స్ఫూర్తితో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని, ఉమ్మడి రాష్ట్రంతో పాటు,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడ బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా ఉపాధి, ఉద్యోగ పరంగా చాల నష్టం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమించిన విధంగా,ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ స్ఫూర్తితో ఉద్యమించి బీసీలకు జనాభా దామాషా ప్రకారం న్యాయంగా రావాల్సిన వాటాను-కోటాను సాధించి తీరుతామని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమ నేతలు కవులు, కళాకారులు రచయితలు సామాజిక వేత్తలు న్యాయనిపుణులు మేధావి వర్గాలు ముందుండి బీసీ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను నడిపించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ఉభయ సభల్లో మార్చి 27 న ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపిన బిల్లులు బిల్ నెంబర్ 3 , బిల్ నెంబర్ 4 పెండింగ్ లో ఉండడంతో,స్థానిక ఎన్నికలు జరుపుటకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం 2018 ని సవరించి,స్థానిక ఎన్నికల్లో 50 శాతం మించవద్దని 2011 లో సుప్రీం కోర్టు తీర్పు ఉన్నందున,50 శాతం రిజర్వేషన్ల పరిమితిని సవరిస్తూ ప్రభుత్వం ప్రత్యేక జీవో 9 తో స్థానిక ఎన్నికలు నిర్వహించుటకు జారీ చేసిన షెడ్యూల్, నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని బీసీ వ్యతిరేకులు కోర్టులను ఆశ్రయించగా కోర్టులు అట్టి జీవో 9 నీ,జీవో 9 ద్వార విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పుతో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు పెండింగ్లో,చిక్కుల్లో పడ్డాయని నరేందర్ అన్నారు.స్థానిక ఎన్నికల రిజర్వేషన్ బిల్లు నెంబర్ 3 కోర్టు చిక్కుల్లో ఉండగా,విద్య, ఉపాధి, ఉద్యోగాలకు చెందిన బిల్ నెంబర్ 4 ఊసే లేదు,ఉలుకు-పలుకు లేకుండా కేంద్రం ఆమోదం,రాష్ట్ర పతి ఆమోదం లేకుండా గత 8 మసాల నుండి పెండింగ్లో ఉండెననీ,ఇట్టి బిల్లు గురించి పార్లమెంటులో ప్రస్తావించక పోవడం చాల బాధాకరమని,బీసీ బిల్లులు ఆమోదం పొందకుండా బీసీ వ్యతిరేకులు, కోర్టుల్లో కుతంత్రాలను అడ్డుకొ ని బీసీల న్యాయపరమైన హక్కులను వాటాను,కోటాను బీసీ రిజర్వేషన్ల అమలుకు జేఏసీ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన విధంగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తేదీల వారీగా ప్రకటించిన కార్యక్రమాలను విజయ వంతం చేయాలని నరేందర్ పట్టణ మండలడివిజన్,వివిధ జిల్లాల బీసీ సాధికారిత సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

## శివాలయాల వద్ద భారీ అన్న సమారాధన

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి



కార్తీక మాసం మూడో సోమవారం కావడంతో శివాలయాలు కిటకిటలాడాయి. వేకువ నుండే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అసౌకర్యాలు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చీడికాడలో వెలిసి ఉన్న శివాలయం వద్ద ఆలయ ధర్మకర్త గరిమెళ్ళ ఈశ్వరరావు పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించారు. ఆలయం రంగు వెలిసి ఉండడంతో ఈ ఏడాది ఆలయ ధర్మకర్త ఈశ్వరరావు పంతులు ఆలయానికి రంగులు వేయించడంతో విద్యుత్ విద్యుత్ వెలుగులతో ఆలయం రాత్రులు ప్రత్యేక శోభను కనబరిచింది. మూడవ వారం కావడంతో భక్తులకు భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. దీంతో వేలాది మంది భక్తులు ఆలయంలో పూజలు చేసి అన్న సమారాధనలో పాల్గొని తమ భక్తి భావనను చాటి చెప్పారు.

# కాంగ్రెస్అభ్యర్థినవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం..

**జూబ్లీహిల్స్ ప్రజల చూపు.. కాంగ్రెస్ వైపే..ఈ తీర్పు చారిత్రాత్మకంగా నిలుస్తుంది.. బీఆర్ఎస్, బిజెపి కేల్ కతం దుకాణం బంద్..కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ దేశంలోనే చారిత్రాత్మకమైన సంచలమైన విజయం నమోదు చేయబోతున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ తీర్పుతో బిఆర్ఎస్ బిజెపి ఖేల్ కతం దుకాణం బంద్ కాబోతుందని ఆరోపించారు. ఇరు పార్టీలను ప్రజలు తిరస్కరిస్తున్నారనీ, అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. సోమవారం జూబ్లీహిల్స్ లోని యూసుఫ్ గూడా లో కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను వారి కుటుంబ సభ్యులను వెలిచాల రాజేందర్ రావు కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్రావును నవీన్ యాదవ్ వారి కుటుంబ సభ్యులు ఆత్మీయంగా పలకరించారు. రాజేందర్ రావు తో ప్రత్యేక అనుబంధం నేపథ్యంలో నవీన్ యాదవ్ ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు, నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ నవీన్ యాదవ్ దాదాపు 40 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయ ంసాధించబోతున్నారని పేర్కొన్నారు.



# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజావాణికి 86 దరఖాస్తులు**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్ లో పెట్టవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 86 అర్జీలు రాగా వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు ఇచట అన్ని విభాగాల అధికారులు తదితరులు ఉన్నారు.



# వేములవాడ రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవ ప్రారంభం

**భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో ఆలయ ఈఓ ఎల్ రమాదేవి దంపతులు జ్యోతి ప్రజ్వలన**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు 22అక్టోబర్ బుధవారం నుండి 20నవంబర్ గురువారం వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం 20వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ఆలయ ఈఓ ఎల్ రమాదేవి దంపతులు భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు భజనలతో భక్తులను అలరించారు కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించ బడుతుందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు మరియు ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజే యడం జరిగినది వారి వెంట ఈఈ రాజేష్ ఏఈఓ శ్రవణ్ పర్యవేక్షకులు నరేందర్ సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ సాయి జూనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీని వాస్ కమలాకర్ ఆగమ రావు ఆలయ ఉద్యోగులు వేద పండితులు ఉన్నారు.



# శాత్రాజుపల్లి గ్రామంలో 2004-2005 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం శాత్రాజుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004–2005పూర్వ విద్యార్థులు సోమవారం సమ్మేళనమయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు స్నేహితులతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ ఒకరిపై ఒకరు ఆత్మీయత చాటుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను శాలువాతో సత్కరించి గౌరవం చాటుకున్నారు. ఆటపాటలతో సరదాగా కాలక్షేపం చేశారు




# అందెశ్రీ కి క్రొవ్వత్తులతో కన్నీటి నీవాళి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల లో అందెశ్రీ కి క్రొవ్వత్తులతో కన్నీటి నివాలిని ఉపాధ్యాయులు విద్యార్థులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడటానికి అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణ జననీ జయ కేతనం గేయం ఒక కారణం అని అన్నారు దీనిని రాసిన అందెశ్రీ నేడు అకస్మాత్తుగా పరమ పందించడం బాదాకరమని వారి లేని లోటు తీర్చలేనిదని అన్నారు వారు ఒక పశుల కాపరిగా, ఒక సామాన్య మేస్త్రి గా పని చేసిన వ్యక్తి ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో గొప్ప పురస్కారాల పొందాడు. చదువు అనేది స్కూల్ పుస్తకాల్లో కాదు తాను జీవించే జీవన విధానం నేర్పిస్తుంది అని నిరూపి ంచిన మహోన్నత వ్యక్తి మానవుడు ఎంత కాలం జీవించాడు అని కాదు ఎలా జీవించాడు అనేదే చివరికి మిగిలే కొలమానం అని నిరూపించి మాయమై పోతున్నాడమ్మ మనిషన్న వాడు మచ్చుకైనా లేదు చూడు మానవత్వం ఉన్న వాడు అని అంతరించి పోతున్న మానవ విలువలను సమాజానికి గుర్తుచేసి నిలువెత్తు మానవ విలువలకోసం జీవించి, తన జీవితంతో సమాజానికి మానవ సంబంధాలకు ఒక హెచ్చరిక చేసి చిరకాలం నిలిచిపోయే తన వంతు పాత్ర పోషించి మన జీవితం లో మర్చిపోలేని చెరపలేని గొప్ప స్మృతిని నిలిపి వెళ్ళిపోయిన అందెశ్రీ కి ఇవే మా నివాళులు అని క్రివ్వత్తులతో వారికి నివాళి అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్ నాతరి నాగమణి చింతల హరిష్మా వంగ మాదవి విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు 90 మంది క్రీడాకారులు ఎంపిక

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

ఈనెల తొమ్మిదవ తేదీన అనకాపల్లి ఏ ఎస్ కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఇండోర్ హాల్లో సబ్ జూనియర్, క్యాడిట్,సీనియర్ క్యోరుగి, పూమ్ సే డివిజన్లో విశాఖపట్నం జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించారు.

ఈ ఛాంపియన్షిప్ లో సుమారుగా 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఛాంపియన్షిప్ ని ఏఎంఏ వర్తక సంఘం సెక్రెటరీ కొణతాల లక్ష్మీనారాయణ పెద బాబు,ఎస్ కే కాలేజ్ కరస్పాండెంట్ అండ్ చాంపియన్షిప్ చైర్మన్ కొణతాల బాలసుబ్రమణ్యం లు జిల్లాస్థాయి తైక్వాండో పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పెదబాబు జిల్లాస్థాయి ఛాంపియన్షిప్ క్రీడా కారుల ను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడా కారులు స్పోర్టీ గా తీసుకోవాలని, గెలుపు, ఓటమి లు సహజం అని, రాష్ట్ర స్థాయిలోను అలాగే జాతీయ స్థాయిలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు, అనకాపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేతలకుబంగారు పతకం ఎ ధనూష్ (చోడవరం), రజత పతకం జయంత్( అనకాపల్లి), చార్వి, ప్రణిత్ (వైజాగ్)కాంస్య పతకాలు. ఆయన అందజేశారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లా నుండి 90 మంది క్రీడాకారులు,సబ్ జూనియర్, క్యాడెట్, సీనియర్ క్యోరుగి, పూమ్ సే డివిజన్ లో ఎంపికయ్యారని, ఈ నెల 14 వ తేది నుండి 16 వ తేది వరకు కాకినాడ లో జరగబోయే రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటిల లో పాల్గుంటారని రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పల్లం మురళీకృష్ణ, కోశాధికారి చంద్రశేఖర్ తెలిపారు. గెలిపోందిన క్రీడాకారుల ను తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ టి హర్ష వర్ధన ప్రసాద్ అబినందించారన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ కళ్యాణి, డివి రమేష్, యస్ రఘురామ్,నేషనల్ రిఫ్రిస్ వాగ్దేవి, ఎం రంగారావు, గండిశేఖర్, కోచస్ మనీ, సాయిరాజ్, షేక్ హుస్సేన్, నాగరాజు, రవి, బాలరాజులు పాల్గొన్నారు



# తాటి చెట్టుపై నుండి పడ్డ గీత కార్మికుడిని ఆదుకోవాలి

**గీత కార్మిక సంఘం నేత సంపునూరి మల్లేశం గౌడ్ ప్రభుత్వనికి విజ్ఞప్తి**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం తిప్పాపూర్ లో తాటి చెట్టుపై నుండి ప్రమాద వశాత్తూ కింద పడి గాయపడ్డ గీత కార్మికుడు బైరగోని దేవయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపునూరి మల్లేశం గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేములవాడ మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బైరగోని దేవయ్య అను గీత కార్మికుడు తాటి చెట్టు కల్లు తీయుటకు ఎక్కి ప్రమాదవశాత్తు జారి కిందపడి తీవ్ర గాయాలు కావడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం బాధితుడు దేవయ్య వేములవాడలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని బాధిత గీత కార్మికుడికి ప్రభుత్వము నుండి ఎక్స్గ్రేషియాతో పాటు తాటి కార్పొరేషన్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం తాత్కాలిక సహాయం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# తామరబ్బ పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించండి

దేవరాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

దేవరాపల్లి మండలం తామారబ్బ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల కు అదనంగా ఉపాధ్యాయులు తరగతి గదులు బల్లలు సౌకర్యం కల్పిం చాలని,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న సోమవారం పిజిఆర్ఎస్ లో వినతి పత్రం సమర్పించారు. అనంతరం అయిన విలేకరులతో మాట్లాడుతూ దేవరాపల్లి మండలం తామారబ్బ పంచాయతీ యుపి స్కూల్ ను పరిశీలించామని ఈస్కూల్ లో 52 మంది విద్యార్ధిని విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వీరు అందరూ ఆదివాసీ గిరిజన తెగలకు చేందిన వారన్నారు. వీరికి సరి పడా తరగతి గదులు లేవని, 1 నుండి 5 వరకు 30 మంది వరకు పిల్లలు ఉన్నారని, 6,7,8 తరగతి వరకు 22 మంది విద్యార్ధిని విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఈ 20 మందికి ఇంగ్లీషు లెక్కలకు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారని, తెలుగు హిందీ, సోషల్, సైన్స్ సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లెరన్నారు ఇద్దరు టిచర్లు 18 క్లాసులు చేబు తున్నారని, దీని వలన గిరిజన విద్యార్ధిని విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతూ చదువులకు దూరం అవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేసారు. దింతో పాటు తరగతి గదిలో కూర్చోవడానికి బల్లలు లేవని ఇప్పటికే ప్రభుత్వం నాడు నేడు నిదులతో అభివృద్ధి చేసి పిల్లలు లేరని కోన్ని పాఠశాలలు మూసి వేసారని, ఆపాఠశాలలో బల్లలు వృధాగాఉన్నాయని, ఆబల్లలు ఈపాఠశాలకు కేటాయింపు చేస్తే బల్లలు వృధా కాకుండా ఈ పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు. గిరిజన విద్యార్దిని విద్యార్థుల సమస్యలు ద్రుష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు సమస్యతో పాటు తరగతి గదులు బల్లలు సమస్య పరిష్కారం చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.



# రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్ కు పిత్య వియోగం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం లోని రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్ కి పిత్రు వియోగం జరిగింది. తాళ్లపూడి మండలం లో టీడీపీ సీనియర్ నాయకులు అయిన అనపర్తి పరమేశ్వరరావు (80.సం.) సోమవారం మృతి చెందారు. టీడీపీ పార్టీ కి సేవలు అందించి సర్పంచ్ గాను, ఎంపిటిసి గాను సేవలు అందించారు. ఈయన మృతి చెందడం పట్ల పలువురు టీడీపీ నాయకులు సంతాపం తెలియచేశారు. ఈ సమాచారం అందుకున్న కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరై పరమేశ్వరావు మృత దేహం వద్ద నివాళులు అర్పించారు. ఆయన వెంట కూటమి నాయకులు హాజరైయ్యారు.



# గోల్డెన్ నంది అవార్డులు అందుకున్న బిషప్ డాక్టర్ గెడ్డం విలియమ్స్ మనష్షేబాబు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం లో మక్ష గ్లోబల్ ఫౌండేషన్ సౌత్ ఇండియా అవార్డ్స్ 2025 కార్యక్రమం ఘనంగా జరిగాయి , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా తెలంగాణ రాష్ట్ర మొదటి శాసన సభ స్పీకర్ సిరికొండ మధు సూధన చారి మరియు ప్రముఖుల చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం పోచవరం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ దేవుని సేవకులు పేదల పాలిట పెన్నిధి సంఘ సంస్కర్త సామాజిక వేత్త ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ గెడ్డం విలియమ్స్ కి మరియు వారి కుమారులు ఎల్ సి ఓ ఎంఓపియం ఇనర్నేషనల్ మినిస్ట్రీస్ డైరెక్టర్ అండ్ వైస్ చైర్మన్ ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ మనష్షే బాబు కిప్రముఖులు రాజకీయ, సినీ పెద్దల చేతులమీదుగా గోల్డెన్ నంది అవార్డులు అందుకున్నారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథులు గా బిషప్ కె జోసెఫ్, సువార్త గాయకులు డాక్టర్ గెడ్డం మధుబాబు, టీడీపీ నాయకులు చిలకా శ్రీనివాస్, జి రాహుల్, పి బంగార్రాజు, కె షాజహాన్, కె పాపారావు, కె సుధీర్, ప్రముఖ అనిల్ సిద్ధాంతి మరియు కొడమంచిలి సంతోష్, కె శ్యాంబాబు, పి. పురుషోత్తం,జి జోషి,శాంతరాజు,కొడమంచిలి ఇమ్ము అండ్ ఫ్రెండ్స్ పాల్గొని గోల్డెన్ నంది అవార్డ్స్ గ్రహీతలు బిషప్ గెడ్డం విలియమ్స్ కి డాక్టర్ గెడ్డం మనస్సే కు తమ హార్దిక శుభాకాంక్షలు తెలియ చేసారు..




# వీధి దీపాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచంగిపుట్టు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజరాణి (ఎంపీ) నియోజకవర్గ అభివృద్ధి నిధులతో మండల పరిధిలో గల గ్రామ పంచాయతీలకు సుమారు 18 లక్షల రూపాయలతో కేటాయించిన,వీధి దీపాలు పంపిణీ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాల్గొన్నారు.అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజరాణి,ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర తో కలిసి ఎమ్మెల్యే విధి దీపాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే మాట్లాడుతూఎంపీ నిధులు మంజూరు చేసి వీధి దీపాలు పంపిణీ చేయడంతో,మండల ప్రజానీకం తరుపున అరకు ఎంపీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ముంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు,అరకు నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు సందడి కొండబాబు ఎంపీపీ అరిసెల సీతమ్మవైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి ఎంపీటీసీలు మజ్జి సుబ్బలక్ష్మి ,కోడా నబ్బో, కిముడు రాములమ్మ, గణపతి , కొండమ్మ ,పార్వతమ్మ ,సూపర్ ఎంపీటీసీ సాదూరం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్ సర్పంచులువంతాల గంగాధరం ,నీలకంఠం ,పోర్తిమ్మ ,ముక్తమ్మ , బంగారమ్మ వైసిపి నాయకులు అర్జున్,జయదేవ్, సన్యాసిరావు, ముక్కి రాంప్రసాద్, కూడా పాపారావు, తిరుపతి ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయ పంటలు ఆరోగ్యం ఆర్డీవో రాణి సుస్మిత

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : రసాయన ఎరువుల స్థానంలో జీవ ఎరువులను ప్రోత్సహించాలని వీటిని విరివిరిగా వాడేలా రైతులని చైతన్య పరచాలని ఆర్డిఓ రాణి సుస్మిత సూచించారు. కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం నందు "ధర్తి మాత భచావో నిగ్రాని సమితి " కార్యక్రమం ఆర్డీవో రాణి సుస్మిత అధ్యక్షతన సోమవారం నిర్వహించారుఈ కార్యక్రమం లో ఆర్డీవో మాట్లాడుతూ అందరు మండల టీం ఆఫీసర్స్ కి, సొసైటీ సబ్ ఆఫీసర్స్ కి ఆర్గానిక్ ఫార్మింగ్ వలన మన ఆరోగ్యం మన కుటుంబాల ఆరోగ్యాలు కాపాడుకోవచ్చు అని అలాగే రైతులు ఫర్టిలైజర్స్ అధికంగా వాడటం వలన పర్యావరణం మరియు మానవ జీవనసైలి దెబ్బతింటోందని చెప్పారు మనం మనతో పాటు వుండే వాళ్లకు ఆర్గానిక్ ఫార్మింగ్ గురించి చెప్పాలని తక్కువ ఫర్టిలైజర్స్ మరియు పాడిపశువులతో వొచ్చే వ్యర్థలతో వ్యవసాయం చేసి పర్యావారణాని మనల్ని మనం కాపాడుకోవాలని కాన్సర్ కూడా రావడానికి ఈ అధికంగా ఎరువుల వాడకం కారణం అని ఇటీవల ఎక్కువగా కాన్సర్ బాధితులను అలాగే చిన్న వయసులోనే అనారోగ్యం తో బాధ పడుతున్న వాళ్ళను చూస్తున్నామని చెప్పారు ఆర్గానిక్ ఫార్మింగ్ వలన నేల ఆరోగ్యం బావుంటుందని ఆర్గానిక్ ఫార్మింగ్ చేసే రైతులను ప్రోత్సహించాలని వాళ్ళ దగ్గర ఆర్గానిక్ ఉత్పత్తులు కొనుగోలు చేయాలి అని అందరికి తెలియ చేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్. శ్రీనివాస్ , మండల వ్యవసాయ అధికారి, గంగాధర్ కోఆపరేటివ్ సుబ్బారావు , ఎరువుల కంపెనీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గున్నారు.




# 15వ రోజుకు చేరుకున్న ఆమ్ ఆద్మీ రిలే నిరసన దీక్షలు

## రహదారులు బాగు కోసం నిరాహార దీక్షలకు దిగిన ఆమ్ ఆద్మీ.

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

అద్వాన్న రహదారులతో ప్రజల కష్టాలను పట్టించుకోని అధికార ప్రభుత్వం పై, రహదారులు నిర్మాణం చేపట్టే వరకు నిరసన దీక్షలు తప్పమంటూ ఉక్కు సంకల్పంతో ఆమ్ ఆద్మీ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన దీక్షలు సోమవారంతో 15వ రోజుకు చేరుకున్నాయి. ఆఫ్ జిల్లా ఇన్చార్జి హరినాథ్ బాబు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలకు దిగారు. ప్రజా సమస్యల పై పోరాటం ... భగవంతుడు కృప కు ఆరాటం రెండు ఒక్కటే అని ఆమ్ ఆద్మీ నాయకులు అన్నారు. ప్రతీ ఒక్కరు సాటి మనుషుల కష్టాలు గట్టు ఎక్కేలా మన కోసం మనం... సామాన్య ప్రజానీకం పోరాటం లో భాగస్వామ్యం కావటం మన బాధ్యత అని తెలిపారు ఈ దీక్షలకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలియజేసింది. మాడుగుల ఇన్చార్జి పడాల కొండలరావు సంఘీభావ దీక్షలో పాల్గొన్నారు ప్రభుత్వం తక్షణమే రోడ్లను బాగు చేసి ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రోడ్లు నిర్మాణాలు చేపట్టే వరకు తమ దీక్షలు కొనసాగుతాయని ఆప్ నాయకులు మీడియాకు తెలిపారు.




# రైఫిల్ షూటింగ్ లో బంగారు పతకం సాధించిన నల్లమిల్లి సుందర రామారెడ్డి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైఫిల్ షూటింగ్ పోటీల్లో చోడవరం కు చెందిన నల్లమిల్లి సుందర రామారెడ్డి మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకాన్ని సాధించినట్లు కుటుంబ సభ్యులు సోమవారం మీడియాకు తెలియజేశారు. ఈనెల 8న ఒంగోలులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో విశాఖలో ఇంటర్మీడియట్ చదువుతున్న నల్లమిల్లి సుందర రామారెడ్డి తన ప్రతిభను చాటుకున్నాడు. ఎనిమిదవ తరగతి నుండి రాష్ట్రస్థాయిలో మరియు జాతీయస్థాయిలో విజయాలను సాధించిన వ్యక్తిగా, ఈ కాంపిటీషన్లో కూడా మొదటి స్థానంలో నిలిచి " గోల్డ్ మెడల్" ను కైవసం చేసుకున్నాడు. చోడవరం కు చెందిన తల్లిదండ్రులు నల్లమిల్లి గనిరెడ్డి, శ్రీలక్ష్మి ల తో బాటు పలువురు ప్రముఖులు ప్రశంసించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

# భూటాన్ లో జరగనున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్,అథ్లెటిక్స్ పోటీలకు నాగజ్యోతి ఎంపిక

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం నియోజకవర్గ పరిధిలో గల రోలుగుంట హై స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయులు, ప్రముఖ క్రీడాకారిణి పి.వి.ఎం. నాగజ్యోతి ఈ నెల 14 నుంచి 17 వరకు భూటాన్లో సంయుక్త భారతి ఖేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఇంటర్నేషనల్ పవర్లిఫ్టింగ్ అండ్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో పాల్గొనబోతున్నారు. ఈ మేరకు సోమవారం ఆమె తెలిపారు.నాగజ్యోతి ఇప్పటివరకు అనేక జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఎన్నో పతకాలు సాధించిన విషయం తెలిసిందే. క్రీడారంగంలో అద్భుత ప్రతిభ చూపిస్తూ తన పట్టుదలతో గుర్తింపు తెచ్చుకున్న ఆమె ఈసారి భూటాన్లో జరగబోయే ఈ అంతర్జాతీయ పోటీల్లో కూడా దేశానికి గౌరవం తెచ్చిపెట్టాలనే లక్ష్యంతో పాల్గొనబోతున్నారు.నాగజ్యోతి కి లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ ప్రతినిధులు అధికారులు సభ్యులు, సహోపాధ్యాయులు, స్థానిక వార్డు సభ్యులు విజయాశీస్సులు తెలుపుతూ, భూటాన్లో జరిగే పోటీల్లో ఆమె మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.



# అర్జునగిరి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో చీడికాడ మండలం అర్జునగిరి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెదగోగాడ పీ.హెచ్. సి వైద్యాధికారిణి డాక్టర్ కె . ఉష చైతన్య పాల్గొని 98 మందికి వైద్య సేవలు అందించి ఉచిత మందులు పంపిణీ చేశారు. రక్త పరీక్షలు 42 చెయ్యిడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు మాట్లాడుతూ హెచ్ .ఐ.వి. సుఖ వ్యాధులు మరియు టీబీ వ్యాధుల పైన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి స్థితి తెలుసుకొనుటకు రక్త పరీక్షలు చేసుకోవాల్సిందిగా సూచించారు. వైద్యాధికారిని చైతన్య మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులైన మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వ్యాధులు పైన గ్రామస్తులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం .ఎల్. హెచ్. పి. బి. సి స్వామి ఏ.ఎన్.ఎం ఏ . మౌనిక రత్నం ఆశ పీ . రూప దేవి వై. మంగ. అంగన్వాడీ వర్కర్. కె భవాని కార్యకర్తలు క్లస్టర్ లింక్ వర్కర్స్ పి ఉద్దిప, కె. రేవతి, పీ సూర్యానూకమ్మ మొదలైన పాల్గొన్నారు.




# 12న మంత్రాలయం లో ప్రజా ఉద్యమ ర్యాలీ...

## ప్రజా ఉద్యమర్యాలీవాల్ పోస్టర్ లను ఆవిష్కరించిన వై.ప్రదిప్ రెడ్డి

**మంత్రాలయం, నవంబర్ 10 (నీలగిరి వార్త)**

మంత్రాలయం :ప్రభుత్వ వైద్య కళాశాల ల ప్రైవేటీకరణకు నిరసనగా ప్రజల పక్షాన వైస్సార్సీపీ పోరాటం చేస్తుందని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదిప్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని భీమ నిలయంలో ఈ నెల 12న మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్లను ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సూచన మేరకు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ తేదిన నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రజా ఉద్యమ పోరాటం ను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరకానున్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పురుషోత్తం రెడ్డి, జిల్లా కార్యదర్శి సివి.విశ్వనాథ్ రెడ్డి, నియోజకవర్గ బూతు కమిటీ కన్వీనర్ చంద్ర శేఖర్ రెడ్డి, నాయకులు రమకాంతరెడ్డి, సర్పంచ్ చంద్ర శేఖర్, హనుమాపురం పెద్దయ్య, దేవదానం, పరమేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చోడవరం శివాలయాన్ని సందర్శించిన ఎండోమెంట్స్ ఏ.సి.

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం స్వయంభు శివాలయాన్ని ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. దేవాలయంలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ చైర్మన్ గూనూరు సురేష్, దేవాలయ కమిటీ సభ్యులు ఏసీ కు ఘనస్వాగతం తెలిపారు. స్వయంభు గౌరీశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆలయ విశిష్టతను గూర్చి ఏసీ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎండోమెంట్స్ ఏ.సి మాట్లాడుతూ ఇటీవల కాలంలో కార్తీక మాసం పర్వదినాలు వరుసగా వస్తుండడంతో దేవాలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. దేవాలయాలు పరిరక్షణకు, భక్తుల సౌకర్యం కోసం ఆయా కమిటీలు, ఈవోలు తగిన జాగ్రత్తలు..., పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తుల రద్దీతో దేవాలయాలు కిటకిటలాడుతున్నాయనిభక్తుల రక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులు దేవాలయ కమిటీ వారికి తెలిపారు. అనంతరం సబ్బవరం మండలం లింగాల తిరుగుడు, మాడుగుల స్వయంభు శివాలయాలను సందర్శిస్తామని తెలియజేశారు. ఏసీ తో పాటు స్థానిక ఎండోమెంట్స్ ఈవో ఎస్. వి.వి. సత్యనారాయణ మూర్తి దేవాదాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు.



# వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండల కేంద్రంలో వాహనాలు ఎస్సై టి రామకృష్ణ సోమవారం తనిఖీ చేశారు. తాళ్లపూడి మండలం లో వివిధ స్కూల్స్ ముగించి సమయం లో పోలీస్ పర్యవేక్షణ.ప్రారంభించారు. దీనిలో భాగంగా ఇటీవల విద్యార్థినీ లు ప్రమాదానికి గురైన సందర్భం లో వేగేశ్వరపురం కళాశాల, హై స్కూల్ వద్ద సోమవారం పోలీస్ పర్యవేక్షణ చేపట్టారు. స్పీడ్ గా వచ్చే మోటార్ సైకిల్ మరియు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న ఆకతాయిలను అడ్డుకుని పోలీస్ స్టేషన్ కి తరలించి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సరైన పత్రాలు లేని నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపై వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని అతివేగంగా వాహనాలు నడపరాదని హెల్మెంట్ తప్పనిసరిగా వాడాలని తెలిపారు.



# అబోడే హొటల్ విస్తరణ పనులను వర్చువల్ ప్రోగ్రాం ద్వారా ప్రారంభించనున్న.. .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**మంత్రాలయం నవంబర్ 10 (నీలగిరి వార్త)**



మంత్రాలయంఃప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అబోడే హొటల్ విస్తరణ పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు11-2025 మంగళవారం ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి వర్చువల్ ద్వారా ప్రారంభం చేయనున్నారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామనాయుడు,జిల్లా కలెక్టర్ సిరి,ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి, రాష్ట్ర ప్రజా ప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొంటున్నారు. కావున భూమి పూజ లో పాల్గొని, పోగ్రాం ను మంత్రాలయం ప్రజలందరూ కలసి విజయవంతం చేయాలని అబోడే హొటల్ మేనేజర్ రజినీకాంత్ తెలియజేశారు.

# ఇల్ల బకాయి బిల్లులు చెల్లించండి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

పీఎం జన్ మన్ ఇల్లులకు బకాయి డబ్బులు విడుదల చేయాలని,గడువు పెంచాలని, అలాగే జనరల్ కేటగిరీ ఇల్లులు అర్హులందరికీ ఇవ్వాలని,ప్రతి ఇల్లుకి 10 లక్షల రూ,యూనిట్ కాస్ట్ పెంచాలని,అలాగే వివిధ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆదివాసీ గిరిజన సంఘం ముంచంగిపుట్టు మండల కమిటీ ఆధ్వర్యంలో బారీ ర్యాలీ,తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా,సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మీపురం సర్పంచ్ కొర్రా త్రినాధ్, వైస్ఎంపి పి పి.సత్యనారాయణ పాల్గొని సంఘీభావం తెలుపుతూ మాట్లాడడం జరిగింది,ఆదివాసీ గిరిజన సంఘం నేతలు ఎం ఎం శ్రీను,కె. నర్సయ్య,జి.నారాయణ, పి .భీమరాజు, టి.గణపతి, దళపతి, బాలన్న, డోంబ్రు,సీఐటీయూ మండల కార్యదర్శి కె.శంకర్ రావు,ఆదివాసీ మహిళ సంఘం నేతఎస్. ఈశ్వరి, గోపాల్, నారాయణ,సీతారాం,బాలన్న,దేవన్న,తిరుపతి,రఘు, అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు,ఇట్లు:ఎం.ఎం.శ్రీను, కె.నర్సయ్య,ఆదివాసీ గిరిజన సంఘం ముంచం గిపుట్టు, మండలం.




# అర్జీదారుల సమస్యల పరిష్కారంలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### ఆర్డీఓ కార్యాల యకె ఆర్ సి తాహిసిల్దార్, పి. అచ్యుత కుమారిలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మీకోసం లో అర్జీదారుల సమ స్యల పరిష్కారంలో నూటికి నూరు శాతం నాణ్యతతో పా టు పూర్తి స్పష్టత ఉండాలని కొవ్వూరు ఆర్డీఓ కార్యా లయ కె ఆర్ సి తాహిసిల్దార్, పి. అచ్యుత కుమారి అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కా ర్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను కె ఆర్ సి. తాహిసిల్దార్ అచ్యుత కుమారి స్వీకరించారు. ఈ సందర్భంగా అచ్యుత కుమారి మాట్లాడుతూ 10 మీ కోసం పిజి ఆర్ఎస్ ద్వారా అర్జీ లు, ఆర్డీవో రాణి సుష్మిత వారి ఆదేశాలపై తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలకు అత్యంత చేరువ గా సుపరిపాలనను అందించాలని వివిధ స్థాయి లలో ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదికలను ఏర్పాటు చేశారన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# గాయపడిన విద్యార్థులను పరామర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి తాళ్లపూడి గ్రామం లో సాయిస్ఫూర్తి హాస్పిటల్ గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ వేగేశ్వరాపురంలో హై స్కూల్ వద్ద జరిగిన బైక్ యాక్సిడెంట్లో గాయపడి తాళ్లపూడిలో సాయిస్ఫూర్తి హాస్పిటల్లో వైద్యం పొందుతున్న బాలికలను సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ పరామర్శించారు.జవహర్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఎటువంటి భయం లేదని ధైర్యం చెప్పి మీకు అండగా ఉంటామని చెప్పారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు జవహర్ అభిమాని నామ సురేంద్ర కుమార్ గాయపడిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రు 2000 చొప్పున ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్కూరి రాంబాబు , వేగి సత్యనారాయణ (చిన్న) , పసలపూడి సుభాష్ చంద్రబోస్ , సిద్దన రాధాకృష్ణ చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

### గడువులోగా విచారించని స్పీకర్

### మరోమారు సుప్రీం గడత తొక్కిన బిఆర్ఎస్

**న్యూఢిల్లీ,నీలగిరి వార్తా ప్రతినిధి**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది.

# అంగన్వాడి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

### ,గిరిజన సంఘ ఆధ్వర్యంలో గిరిజనుల ఆందోళన.

**డుంబ్రిగుడ:-నీలగిరి వార్త ( ప్రతినిధి)**

అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవాన నిర్మాణాన్నిపూర్తి చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం. జిల్లా ఉపాద్యుడు. టి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని కురిడీ పంచాయతీ పిత్త మరిగుడ గ్రామంలో సోమవారం పర్యటించి అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ2022 అక్టోబర్ లో నాడు నేడు పథకం ద్వారసుమారురూ14లక్షలతో అంగన్వాడీ భవనం నిర్మాణంకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. గ్రామంలో అంగన్వా డీకేంద్రం లేక అంగన్వాడీకి వెళ్ళే చిన్నారులు ఇరుకు గదిలో ఉండేపరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయంపై సంబందిత జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.కాంట్రాక్టుతీసుకుని అంగన్వాడీ కేంద్రం నిర్మాణ దశలో అసంపూర్తిగా వదేలిసిన గత్తెదారుల పై చర్యలు తీసుకోని .అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనం పూర్తి చేయాలనిఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయితీ ఉప సర్పంచ్,వి త్రినాద్ ,పెసా ఉపాద్యడుజి ముకుంద్ ,గిరిజన సంఘంమండల నాయకులు రామచందర్,జీన బంద్,జయరామ్ ,జాంబవతి,నీలమ్మ పాల్గొన్నారు.



# ఎపికి పెట్టుబడులు రాకుండా వైసిపి కుట్రలు

### సిఐఐ సదస్సు జరిగే సమయంలో ర్యాలీలా

### జగన్ తీరుపై మండిపడ్డ ఎంపి శ్రీభరత్

**విశాఖపట్నం,నీలగిరి వార్తా ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు రావడం వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆయన అనుచరులకు నచ్చడం లేదని తెలుగుదేశం విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ ఆరోపణలు చేశారు. ఏపీ అభివృద్ధి చెందడం వైసీపీకి ఇష్టం లేదని ధ్వజమెత్తారు. అభివృద్ధి అంటే వైసీపీ నేతలకు తెలియదని ఆక్షేపించారు. ఏపీ విధ్వంసం, నాశనం చేయడంలో వైసీపీ నేతలు పీహెచ్డీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు ఎంపీ శ్రీభరత్. ప్రపంచస్థాయి పెట్టుబడుల సదస్సు జరుగుతున్న సమయంలో వైసీపీ ర్యాలీలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఏపీకి మంచి చేయాలని చూస్తే తమ ప్రభుత్వాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. పిల్లల భవిష్యత్తు ముఖ్యమా.. స్వార్థ ప్రయోజనాలు ముఖ్యమా.. అన్నది ప్రజలు ఆలోచించాలని సూచించారు. చట్టం అందరికీ ఒకేలా వర్తిస్తుందని హెచ్చరించారు. వైసీపీ నేతలు ర్యాలీలు చేయాలనుకుంటే మరో సమయంలో చేసుకోవాలని సూచించారు. ర్యాలీల పేరుతో డైవర్ట్ చేద్దామని.. విశాఖకు చెడ్డ పేరు తెద్దామని చూస్తే ప్రభుత్వం తరఫున ముందుకెళ్తామని హెచ్చరించారు.పేదలను పూర్తి పేదరికంలోనే ఉంచాలనేది వైసీపీ సిద్ధాంతమని విమర్శించారు. జగన్ హయాంలో పేదలకు మేలు చేసే పథకాలు తీసేశారని మండిపడ్డారు. పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన సంస్థలను తిరిగి పంపించేశారని ఆక్షేపించారు. వైసీపీ చేసే పనులకు, మాట్లాడే మాటలకు నిబద్ధత లేదని.. అది ప్రజలకు కూడా తెలుసునని చెప్పుకొచ్చారు. సోమవారం విశాఖపట్నంలో ఎంపీ శ్రీభరత్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విశాఖపట్నంలో యూనిటీ మార్చ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 12వ తేదీన వైజాగ్ బీచ్రోడ్డులో, 17వ తేదీన గాజువాకలో యూనిటీ మార్చ్ జరుగుతోందని తెలిపారు. అందరినీ భాగస్వామ్యం చేసి పటేల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తామని చెప్పుకొచ్చారు. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో భాగస్వామ్య సదస్సు జరుగనుందని తెలిపారు. ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పినా వైసీపీ నేతల్లో మార్పు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. రుషికొండ ప్యాలస్ కోసం ఖర్చు చేసిన డబ్బులు.. ఉత్తరాంధ్రలో మెడికల్ కాలేజీలకు పెట్టి ఉంటే పూర్తి అయ్యేవని వివరించారు. వైసీపీలో వ్యక్తిగతంగా తప్పులు చేసిన వాళ్లు సమాజంలో చాలా మంది ఉంటారని విమర్శించారు ఎంపీ శ్రీభరత్.ల్గ÷సీపీ నేతలు ఎవరూ తప్పు చేసినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీలో అసభ్యంగా విమర్శించిన నేతలకి నామినేటెడ్ పదవి.. హత్య చేసిన వారికి మంత్రి పదవి ఇచ్చారని సెటైర్లు గుప్పించారు. గంజాయి కేసులో ఉన్నవారిని జైలుకెళ్లి పరామర్శించిన ఘనత జగన్కే దక్కుతోందని ఎద్దేవా చేశారు. ప్రపంచస్థాయిలో ఆంధ్రప్రదేశ్ను తీసుకెళ్లే ప్రయత్నం తాము చేస్తున్నామని వివరించారు ఎంపీ శ్రీభరత్. ÷ుశాఖలో జరిగే సమ్మిట్లో 410కి పైగా ఎంఓయూలు, రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు జరుగబోతున్నాయని ఉద్ఘాటించారు. విశాఖ సమ్మిట్ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. పెట్టుబడులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని నొక్కిచెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే మంత్రివర్గం రూ. 9 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. వైజాగ్కు రానున్న పరిశ్రమలకు త్వరలోనే శంకుస్థాపనలు ఉంటాయని వివరించారు. పెట్టుబడులని ఆహ్వానించడం.. సాధ్యమైనంత త్వరగా ఆయా కంపెనీల గ్రౌండ్ వర్క్ చేసి.. వాటిని త్వరగా ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

# కార్తీక సోమవారంతో శైవక్షేత్రాల్లో రద్దీ

### పంచారామ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు

### భక్తులతో కిటకిటలాడిన శైవాలయాలు

**అమరావతి,నీలగిరి వార్తా ప్రతినిధి**

కార్తీక మాసం మూడో సోమవారంతో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటాడాయి. శివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో ఆ మహాదేవుడుని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైనది, విశిష్టమైనది అని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసంలో భక్తులు నదుల్లో పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు. అరటి డొప్పల్లో దీపాలు వెలిగించి నదుల్లో వదులుతుంటారు. శైవక్షేత్రాల్లో శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహి స్తుంటారు. హర హర మహాదేవ శంభోశంకర అంటూ శివనామస్మరణతో ఆలయాలు మార్మోగుతుంటాయి. ఇక కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా ఏపీలోని శివాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. పంచారామ క్షేత్రం, ద్రాక్షరామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, పాదగయా క్షేత్రం, శ్రీశైలం ఆలయాలకు భక్తులు పోటెత్తారు. వేకువజామునే పుణ్యస్నానాలు ఆచరించి ఈశ్వరుడిని దర్శించుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని క్షీరా రామలింగేశ్వర స్వామి వారి పంచారామ క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. పవిత్ర కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా వేకువజాము నుంచి స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. విశాఖపట్నంలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు భక్తులు క్యూకట్టారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

# ఘనంగా సూర్య ది గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కౌసల్య కాలనీ లో ఉన్న సూర్యా ది గ్లోబల్ పాఠశాలలో ప్రిన్సిపల్, ట్రస్ట్ లక్ష్మి ధరిత్రి ఆధ్వర్యంలో క్రీడల పోటీల ప్రాంబోత్చవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పి ఉప చైర్మన్ కాసాని శ్వేతా సుధాకర్ ముదిరాజ్ 19వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్ పాల్గొని దీపప్రజ్జలన చేసి సూర్య ద గ్లోబల్ పాఠశాల జెండా ను ఆవిష్కరించారు. క్రీడలలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థుల చే వందనాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు, యోగ, కరాటే ,జిమ్నాస్టిక్ వంటి వాటితో ఎంతో అలరించారు. అనంతరం క్రీడల బెలూన్స్ ఎగరవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఘనంగా ఆయన సన్నిధి పెంతుకోస్తు మినిస్ట్రీస్ తొలి వార్షికోత్సవం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజక వర్గం హాఫీస్ పెట్ డివిజన్ అంబేద్కర్ నగర్ లో గల ఆయన సన్నిధి పెంతుకోస్తు మినిస్ట్రీస్ తొలి వార్షికోత్సవాన్ని పాస్టర్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దైవ కుమారుని ప్రార్థనల అనంతరం కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా పాస్టర్ ఇమాన్యుల్ మాట్లాడుతూ దేవుని కృపను బట్టి నేటితో ఒక సంవత్సరం పూర్తయినది అందుకు ప్రభువైన ఏసుక్రీస్తుకు ఘనముగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని ఇమ్మానియెల్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంఘ సభ్యులు బస్తివాసులు పాల్గొన్నారు. సంఘ విశ్వాసుల కి ఈ ప్రథమ వార్శికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ప్రభువైన యేసు అన్ని వేళల రక్షణ గా ఉంటాడని తెలిపారు.




# అందెశ్రీకి నివాళులర్పించిన బహుజన్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**నవంబర్ 10**



మునగాల:హైదరాబాద్ లాలాపేట మున్సిపల్ స్టేడియంలో సోమవారం కవి అందెశ్రీ పార్థివ దేహానికి బహుజన స్టూడెంటు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న నివాళు లర్పించారు.సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ సాహితి శిఖరం, ప్రజ కవి అందెశ్రీ సేవలు,రచనలు పాటలు తెలంగాణ చరిత్రలో చిరాస్థాయిగా నిలిచిపోతాయి అని వారి మరణం తెలంగాణ సమాజానికి, సాహి త్యానికి తీరని లోటు అని అన్నారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవం తున్ని కోరుకుంటు అందెశ్రీ కుటుంబ సభ్య లకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నియామక ప్రతం అందజేత

**నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 10:**




మండలంలోని అడవి తుమ్మలపల్లి గ్రామానికి చెందిన పంగ రామ్మోహన్ యాదవ్ ను యాదవ్ సంఘం జిల్లా కార్యదర్శి గా ఎన్నిక నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, లొడంగి గోవర్ధన్న యాదవ్. అల్లి సుభాష్ యాదవ్ ఎల్వి యాదవ్ నాంపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఏడుకొండల ఏడుకొండల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హాకా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుప్రారంభించిన తహ సిల్దార్

**నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 10:**

మండల కేంద్రంలోని (ఉప్పరిగూడెం) పెద్దాపురం గ్రామంలో హాకా వరి సన్నాలు వరి దొడ్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ జి. దేవాసింగ్, హాకా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ గాలెంక ఇందిర ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ రైతులు కల్లాలలోనే వరి ధాన్యం ఆరబెట్టుకుని పేల్లలు తాలు లేకుండా ధాన్యాన్ని సెంటర్ కు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో బి, శివ మానిటరింగ్ ఆఫీసర్ కోటేష్ , లారీ యూనియన్ అసోసియేషన్ రాజలింగం, ఏ ఈ ఓ జగన్, డాక్టర్ జి విజయ్ కుమార్ భవాని, జి వసుంధర, బుచపమ్మ,వెంకటమ్మ, వసంత, వసుమతి తదితరులు పాల్గొన్నారు.